

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 సోమవారం 02 నవంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

గేట్లు మూసేయండి.. రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు



- బెంగళూరు ఆసుపత్రిలో రాప్తాడు బాధితురాలిని పరామర్శించిన మంత్రి లోకేశ్
- విద్యార్థుల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- పాఠశాలల్లో మొదటి పీరియడ్ తర్వాత గేట్లు మూసివేయాలని నిర్ణయం
- బాలికను సొంత కూతురిలా చూసుకుంటామని టుంబానికి భరోసా
- నిందితుడిపై కఠిన చర్యలు తప్పవని, ఉపేక్షించేది లేదని వెల్లడి

2



పార్టీలు కాదు.. పనిచేసే నాయకులకే

పట్టం కట్టాలి: బాలకృష్ణ

-హిందూపురంలో కుటుంబసమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న బాలయ్య
-పనిచేసే నాయకులకే ఓటు వేయాలని ప్రజలకు పిలుపు
-పార్టీల కన్నా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
-ఓటుతోనే అభివృద్ధి చేయనివారికి బుద్ధి చెప్పాలని వ్యాఖ్య

2

ఏపీకి మరో తుపాను ముప్పు..

- ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు
- బంగాళాఖాతంలో తుపానుగా మారిన వాయుగుండం
- రేపటికి తీవ్ర తుపానుగా మారుతుందంటున్న వాతావరణ నివేదికలు
- బాపట్ల వద్ద తీరం చేరే అవకాశం
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్‌ను మరో తుపాను గండం వెంటాడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది. ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశాంవాతావరణ శాఖ అంచనాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం వేగంగా బలపడి తీవ్ర వాయుగుండంగా, అనంతరం తుపానుగా మారనుంది. రేపటికి (నవంబరు 2) ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను నవంబరు 3న ఉదయం బాపట్ల

- మిగతా2లో...



ఏపీలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

- అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో!
- ఏపీలో 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్
- సాయంత్రం 5 గంటలకు ముగిసిన పోలింగ్.. క్యూలో ఉన్నవారికి అవకాశం
- నగరాల్లో తక్కువ, చిన్న పట్టణాల్లో అధిక పోలింగ్ శాతం నమోదు
- మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు 48.03 శాతంగా వెల్లడి
- నవంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదు రుచూస్తున్న పట్టణ స్థానిక సంస్థల (మున్సి పల్) ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. చెదురు మదురు ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాం తంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 92 పట్టణ స్థానిక


- మిగతా2లో...



అక్రమ మైనింగ్ కేసు: మాజీ మంత్రి కాకాణి అనుచరుడికి పోలీసుల నోటీసులు

- అక్రమ మైనింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం
- కాకాణి అనుచరుడు వాకాటి శ్రీనివాసులు రెడ్డికి నోటీసులు
- ఈ కేసులో ఏ 3గా శ్రీనివాసులు రెడ్డి, ఏ 4 గా కాకాణి
- విచారణకు హాజరుకావాలని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఆదేశం

ముంచుకొస్తున్న 'మురసు' తుపాను..



- నెల్లూరుకు 630 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా రూపాంతరం
- రేపటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం
- నెల్లూరు-నర్సాపురం మధ్య తీరం దాటనున్న తుపాను

2

రాష్ట్రమంతా ప్రశాంతం.. కడపలో వైసీపీ హింసకు ముందే ప్లాన్ చేసింది: మంత్రి లోకేశ్

- కడపలో హింసకు వైసీపీ ముందుగానే సిద్ధమైందని మంత్రి లోకేశ్ ఆరోపణ
- రాష్ట్రమంతటా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతోందని వెల్లడి
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు
- కడప సహా కొన్నిచోట్ల స్వల్ప ఘటనలు జరిగినట్లు వెల్లడి

2

రాష్ట్రంలో పురపాలక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతు న్నప్పటికీ, కడప జిల్లాలో హింసకు పాల్పడేం దుకు వైసీపీ ముందుగానే సన్నద్ధమైనట్లు కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంత వాతావరణం ఉండగా, కడపలో మాత్రం ప్రతిపక్షం తీరు అనుమానాస్పదంగా ఉందని ఆయన అన్నారు.

- మిగతా2లో...



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ఈసీ..

- అందరూ బాధ్యతగా ఓటేయాలన్న పునేఠా
- ఏపీలో కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్
- విజయవాడలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ఈసీ పునేఠా
- పలుచోట్ల మందకొడిగా, మరికొన్ని చోట్ల జోరుగా సాగుతున్న ఓటింగ్
- 8 మున్సిపాలిటీలు సహా పలుచోట్ల ఏకగ్రీవమైన పదవులు

2



ఏపీకి మరో తుపాను ముప్పు..

-మొదటిపేజీ తరువాయి

బాపట్ల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని హెచ్చరించారు. ఈ తుపాను ప్రభావంతో నవంబరు 2 నుంచి దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబరు 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడతాయని అంచనా వేశారు. ముఖ్యంగా 20 మండలాల్లో అత్యంత భారీ వర్షాలు కురవచ్చని అధికారులు గుర్తించారు. వీటిలో ఏలూరు జిల్లాలో 9, కృష్ణాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్లలో ఒక మండలం ఉన్నాయి. నవంబరు 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు.ూరీ వరద ముప్పు పొంచి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బలమైన గాలుల వల్ల 12 జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇదే సమావేశంలో, ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన 'అర్నబ్' తుపాను నష్టం, సహాయక చర్యలపై కూడా అధికారులు సీఎంకు నివేదిక సమర్పించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పురోగతిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాబోయే తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

గేట్లు మూసేయండి.. రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను పటిష్ఠం చేసే దిశగా ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి పాఠశాలలో మొదటి పీరియడ్ ప్రారంభమైన వెంటనే తప్పనిసరిగా గేట్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఓ పాఠశాలలోకి చొరబడిన యువకుడు పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన దారుణ ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల రక్షణకే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.(ఆదివారం మధ్యాహ్నం బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని మంత్రి లోకేశ్ పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధిత బాలికను తన సొంత కూతురిలా భావించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగానే కాకుండా, తాను వ్యక్తిగతంగా, స్థానిక శాసనసభ్యురాలిగా పరిటాల సునీత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా సంప్రదించాలని సూచించారు. రాప్తాడు పాఠశాలలో భవిత సెంటర్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో, నిందితుడు కార్మికుడి మునుగులో లోపలికి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడ్డాడని మంత్రి తెలిపారు. ఈ దాడిని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై దాడులకు పాల్పడే వారికి అదే చివరి రోజయ్యేలా కఠిన చర్యలు ఉంటాయని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. దాడి జరిగిన వెంటనే బాలికను ఆసుపత్రికి తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంలో తక్షణమే స్పందించిన పోలీసులను మంత్రి అభినందించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, రాబోయే 48 గంటలు చాలా కీలకమని వైద్యులు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని అందరూ ప్రార్థించాలని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు ఉన్నారు.

ఏపీలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

-మొదటిపేజీ తరువాయి

సంస్థల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరిపి, ఫలితాలను వెల్లడించనున్నారు. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే 8 చోట్ల చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగిలిన స్థానాలకు ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. నిర్దేశిత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిల్చున్న ఓటర్లందరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 99 లక్షల మంది ఓటర్లు అర్హత పొందగా, 11,000 పైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

-ఓటింగ్ సరళి.. ఆసక్తికర గణాంకాలు

ఈ ఎన్నికల్లో ఓటింగ్ నరళి విభిన్నంగా కనిపించింది. ప్రధాన నగరాల్లో ఓటర్లు ఓటు వేయడానికి పెద్దగా ఆసక్తి చూపకపోగా, చిన్న పట్టణాలు, మున్సిపాలిటీల్లో మాత్రం ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర నగటు పోలింగ్ శాతం 48.03%గా నమోదైంది. ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరువతి వంటి చోట్ల పోలింగ్ మందకొడిగా సాగింది. అదే సమయంలో చిన్న పట్టణాల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటల వరకు తుది పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని, రీపోలింగ్ నిర్వహించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. ఒంగోలులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. పాలకొండలో ఓ నవ వధువు పెళ్లి దుస్తుల్లోనే పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. మొత్తం మీద, పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు నవంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపుపైనే ఉంది.

ముంచుకొస్తున్న 'మురసు' తుపాను..

-మొదటిపేజీ తరువాయి

-తీరం దాటే సమయంలో గంటకు 120 కి.మీ వరకు గాలుల వేగం

-ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరాలకు తుపాను హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా మారింది. దీనికి 'మురసు' అని నామకరణం చేయడం తెలిసిందే. ప్రస్తుతం ఇది ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో, దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలకు వాతావరణ శాఖ తుపాను హెచ్చరికలు జారీ చేసింది. ఈ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, పెను గాలులు సంభవించే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయం 11:30 గంటల సమయానికి ఈ తుపాను నైరుతి, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 560 కిలోమీటర్లు, నెల్లూరుకు 630 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 640 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 660 కిలోమీటర్ల దూరంలో ఇది కేంద్రీకృతమై ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 23 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తోంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, 'మురసు' తుపాను రానున్న 24 గంటల్లో మరింత బలపడి నవంబర్ 2వ తేదీ ఉదయం నాటికి తీవ్ర తుపానుగా మారనుంది. అనంతరం వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 2వ తేదీ రాత్రి 11.30 గంటల నుంచి తెల్లవారుజాము 4:00 గంటల మధ్య దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉంది. నెల్లూరు, నర్సాపురం మధ్యలో ఇది తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో 'మురసు' తీవ్ర తుపాను రూపంలో ఉంటుందని, గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం గంటకు 120 కిలోమీటర్లకు చేరుకోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరప్రాంత జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, ఇప్పటికే వెళ్లిన వారు వెంటనే తీరానికి తిరిగి రావాలని సూచనలు జారీ చేసింది.

రాష్ట్రమంతా ప్రశాంతం.. కడపలో వైసీపీ హింసకు ముందే ప్లాన్ చేసింది: మంత్రి లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పురపాలక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నప్పటికీ, కడప జిల్లాలో హింసకు పాల్పడేందుకు వైసీపీ ముందుగానే సన్నద్ధమైనట్లు కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంత వాతావరణం ఉండగా, కడపలో మాత్రం ప్రతిపక్షం తీరు అనుమానాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. "రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో పోలింగ్ శాంతియుతంగా సాగుతుంటే, కడపలో మాత్రం వైసీపీ హింసకు పూర్తి సన్నాహాలతో పచ్చినట్లుంది" అని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎన్నికల అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాలకు లోనుకాకుండా, పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని లోకేశ్ పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలోని 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 22 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కడపతో సహా కొన్ని ప్రాంతాల్లో జరిగిన కొన్ని స్వల్ప సంఘటనలు మినహా, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగుతోందని వారు పేర్కొన్నారు.

అక్రమ మైనింగ్ కేసు: మాజీ మంత్రి కాకాణి అనుచరుడికి పోలీసుల నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

నెల్లూరు జిల్లాలో సంచలనం సృష్టించిన అక్రమ మైనింగ్ కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడైన వాకాటి శ్రీనివాసులు రెడ్డికి శనివారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు.ూపొదలకూరు మండలం వరదాపురం సమీపంలోని రుస్తుం మైన్‌లో జరిగిన అక్రమ తవ్వకాలకు సంబంధించిన కేసులో వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఏ3 (మూడో నిందితుడు)గా ఉన్నారు. ఆయన నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఎదుట విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు. శ్రీనివాసులు రెడ్డి గతంలో పొదలకూరు ఉప సర్పంచిగా పనిచేశారు. ఈ అక్రమ మైనింగ్ కేసులో మొత్తం 11 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. ఇదే కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏ4 (నాలుగో నిందితుడు)గా ఉండటం గమనార్హం.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ఈసీ..

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపు ఏపీ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా విజయవాడలో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీటీపీఎస్ కాలనీ పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఇప్పటివరకు పోలైన ఓట్ల వివరాలను, పోలింగ్ శాతంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పునేఠా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు బలమైన పునాది అని, ప్రతి ఓటు ఎంతో విలువైందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలతో కలిపి మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థలకు (యూఎల్‌బీ) ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 11,378 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 99.35 లక్షల మంది ఓటర్లు 10,262 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఓటింగ్ సరళి మిశ్రమంగా కనిపిస్తోంది. కొన్ని పట్టణ ప్రాంతాల్లో ఓటర్లు ఉత్సాహం చూపగా, పలుచోట్ల ఉదయం వేళ పోలింగ్ మందకొడిగా సాగింది. ఉదయం 9 గంటల వరకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో 11.7 శాతం పోలింగ్ నమోదైంది. పుత్తూరులో 16.21 శాతం పోలింగ్ జరగ్గా, నాయుడుపేటలో కేవలం 4.15 శాతంతో అత్యల్పంగా ఉంది. చిత్తూరు జిల్లాలో ఓటర్లు భారీగా తరలిరాగా, అన్నమయ్య జిల్లాలో ఓటింగ్ సాధారణంగా, శ్రీ సత్యసాయి జిల్లాలో నెమ్మదిగా సాగింది. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలోని 17 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్‌పర్సన్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. వీటిలో ఆళ్లగడ్డ, దాచేపల్లి, దర్శి, గురజాల, కమలాపురం, పిడుగురాళ్ల, ప్రొద్దుటూరు, రాయచోటి వంటి 8 పురపాలక సంఘాల్లో చైర్‌పర్సన్‌లతో పాటు అన్ని వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. ఈ స్థానాలన్నింటినీ అధికార ఎన్డీఏ కూటమి కైవసం చేసుకుంది.

పార్టీలు కాదు.. పనిచేసే నాయకులకే పట్టం కట్టాలి: బాలకృష్ణ

-మొదటిపేజీ తరువాయి

హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసే నాయకులకే ఓటు వేసి పట్టం కట్టాలని, పనిచేయని వారికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని చౌడేశ్వరి కాలనీ మూడో వార్డులోని పోలింగ్ బూత్‌లో బాలకృష్ణ తన భార్యతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓటు వేయడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు. "ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలి. ఎందుకంటే మీ భవిష్యత్తును నిర్ణయించేది ఓటే" అని ఆయన ప్రజలకు సూచించారు. పార్టీలను కాకుండా, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఓటు వేయడానికి వచ్చిన బాలకృష్ణ, పోలింగ్ కేంద్రం వద్ద సామాన్యులతో పాటు క్యూ లైన్‌లో నిలబడటం విశేషం. ప్రజాస్వామ్యంలో ఎమ్మెల్యే అయినా, సామాన్యుడైనా ఓటు విలువ ఒక్కటేనని ఆయన వ్యాఖ్యానించారు. సామాన్య ఓటరులా క్యూ లైన్‌లో నిల్చొని తన వంతు వచ్చాక ఓటు వేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు.

ఎన్నికల బరిలో అనూహ్య పరిణామం.. పోటీ నుంచి తప్పుకున్న వైసీపీ అభ్యర్థి

-ఎంపీటీసీ బరి నుంచి తప్పుకున్న వైసీపీ అభ్యర్థి హిమబిందు

-ఆరోగ్య కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

-ప్రచారంలో అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలింపు

-వైద్యుల సూచన మేరకు పోటీ నుంచి విరమణ

-కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో ఈ ఘటన

ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, కృష్ణా జిల్లాలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. కంకిపాడు మండలం ఈడుపుగల్లు-2 ఎంపీటీసీ స్థానం నుంచి వైసీపీ తరఫున పోటీ చేస్తున్న హిమబిందు, ఆరోగ్య కారణాల రీత్యా బరి నుంచి వైదొలగుతున్నట్లు శనివారం ప్రకటించారు.శనివారం తన నివాసంలో మాట్లాడిన హిమబిందు, ఈ నిర్ణయం వెనుక గల కారణాలను వివరించారు. కొన్నేళ్లుగా తాను గుండె సంబంధిత సమస్యలతో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు కోరడంతో ఇటీవల ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. అయితే, శుక్రవారం ప్రచారం నిర్వహిస్తుండగా మరోసారి గుండెనొప్పి రావడంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లినట్లు వివరించారు. అక్కడి వైద్యులు పరీక్షించి, వెంటనే ఆసుపత్రిలో చేరాలని సూచించారని, వారి సలహా మేరకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తనపై పెట్టుకున్న నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అనారోగ్య కారణాల వల్ల పోటీలో కొనసాగలేకపోతున్నందుకు క్షమించాలని కోరారు. ఇది పూర్తిగా ఆరోగ్య సమస్యల వల్లే తీసుకున్న నిర్ణయమని, మరో కారణం లేదని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 5న జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. ఇలాంటి తరుణంలో అభ్యర్థులు అనారోగ్య కారణాలతో పోటీ నుంచి తప్పుకోవడం కొన్నిచోట్ల చర్చనీయాంశంగా మారుతోంది.



రాప్తాడు ఘటన: చిన్నారికి సర్జరీ.. విద్యార్థులకు కౌన్సెలింగ్.. రంగంలోకి మంత్రి లోకేశ్

-రాప్తాడు దాడిలో గాయపడిన చిన్నారికి బెంగళూరులో చికిత్స

-చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపిన మంత్రి నారా లోకేశ్

-ఘటనతో భయపడిన విద్యార్థులకు మానసిక ధైర్యం కోసం ప్రత్యేక చర్యలు

-20 మంది కౌన్సెలర్లతో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి భరోసా కల్పన

-పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న విద్యాశాఖ మంత్రి

అనంతపురం జిల్లా రాప్తాడు పాఠశాలలో జరిగిన ఉన్మాది దాడి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించింది. దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఇతర విద్యార్థుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై లోకేశ్ మాట్లాడుతూ.. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. "వైద్యులు రక్తస్రావాన్ని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స కొనసాగుతోంది. అనంతరం గాయాలకు ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చికిత్స అందిస్తారు. చిన్నారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రాణాలు కాపాడేందుకు శ్రమిస్తున్న వైద్య బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. మరోవైపు, ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన తోటి విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపేందుకు లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకోసం 20 మంది కౌన్సెలర్లతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం, ఘటన జరిగిన పదో తరగతి 'ఏ' సెక్షన్‌లోని 32 మంది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారితో, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతోంది. అదేవిధంగా 8, 9, 10 తరగతులకు చెందిన ఇతర విద్యార్థినులకు కూడా కౌన్సెలింగ్ అందించనున్నారు. ఈ చర్యల ద్వారా విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి, తిరిగి ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు హాజరయ్యేలా చూడటమే లక్ష్యమని విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా చదువుపై దృష్టి సారించేలా అవసరమైన సహాయాన్ని కొనసాగించనున్నట్లు స్పష్టం చేశారు.



5వ డివిజన్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

-కూటమి ప్రభుత్వ నిష్పక్షపాత అభివృద్ధే ఎన్నికల్లో విజయాన్ని అందిస్తుందని ధీమాలి

-తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 1 నవంబర్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో, నగరంలోని 5వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సరళిని ఆయన స్వయంగా పర్యవేక్షించి, కూటమి అభ్యర్థి నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, 5వ డివిజన్ ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుని అభివృద్ధికి పట్టం కట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఆర్‌కే వ్యాలీలో ఘనంగా 'చిప్‌నోవా' వీఎల్ఎస్ఐ వర్క్‌షాప్ ప్రారంభం

-సెమీకండక్టర్ రంగంలో విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ.. డిజిటల్ డిజైన్, వెరిలోగ్, ఆర్‌టీఎల్ టెక్నాలజీలపై అవగాహన

వేంపల్లె అక్టోబర్ 31 (కదిలించే వార్త):

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ) ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించేలా 'చిప్‌నోవా -- ఎక్స్‌ప్లోర్, డిజైన్, ఇంప్లిమెంట్' పేరుతో మూడు రోజుల వీఎల్ఎస్ఐ సాంకేతిక వర్క్‌షాప్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. క్యాంపస్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.వీఎల్ఎస్ఐ, సెమీకండక్టర్ రంగాల్లో వేగంగా చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా డిజిటల్ డిజైన్, వెరిలోగ్ ప్రోగ్రామింగ్, ఆర్‌టీఎల్ డిజైన్, వెరిఫికేషన్ వంటి కీలక సాంకేతిక అంశాలపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు.కార్యక్రమానికి క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రత్నకుమారి చల్లా, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ బి.వి. సుధాకర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వై. అరుణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.



వర్క్‌షాప్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్ రావు కార్యక్రమ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. ఈసీఈ విభాగ అధ్యాపకులు సాంకేతిక మార్గదర్శకత్వం అందించగా, విద్యార్థి కోఆర్డినేటర్లు నిర్వహణ బాధ్యతల్లో సహకరించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచంలో సెమీకండక్టర్, చిప్ డిజైన్ రంగాలకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు కేవలం తరగతి గది పాఠాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ డిజైన్, సిమ్యులేషన్, వెరిఫికేషన్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ రంగాల్లో నైపుణ్యం సాధిస్తే భవిష్యత్తులో విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు.మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన సాంకేతిక పరిజ్ఞానం, అనుభవం లభించడంతో పాటు సెమీకండక్టర్ రంగంలో ఉన్నత అవకాశాలకు మార్గం సుగమమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

పులివెందులలో వైసీపీ దౌర్జన్యాలపై టీడీపీ ధర్నా

-పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

-మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించిన పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 1

పులివెందుల మున్సిపల్ కార్యాలయం వద్ద పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పలు వార్డుల్లో ఓటింగ్ జరగకుండా ఎంపీ అవినాష్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి అడ్డంకులు సృష్టిస్తూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారని బీటెక్ రవి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ జగన్ ర్యాలీగా బయలుదేరి వచ్చి ధర్నా చేయడం, రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళ్యం చేసే చర్యలకు పాల్పడటం సరికాదని బీటెక్ రవి తీవ్రంగా విమర్శించారు. పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు



జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను ఎవరూ అడ్డుకోలేదు...!

-హెలికాప్టర్ అనుమతులపై ఎలాంటి గందరగోళం లేదు

-సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు

-ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

కడప కదిలించే వార్త నవంబర్ 1

జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో ప్రశాంతంగా పోలింగ్ జరుగుతోందని, పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను ఎక్కడా అడ్డుకోలేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ అనుమతులు, పులివెందులలో పోలింగ్ ఏజెంట్లకు సంబంధించిన అంశాలపై వస్తున్న ప్రచారంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

-హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చాం..

మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ పులివెందులకు చేరుకునే సమయంపై తొలుత మధ్యాహ్నం ఒంటి గంటగా సమాచారం అందిందని కలెక్టర్ తెలిపారు. దీనికి అనుగుణంగా ఈ నెల 27వ తేదీనే హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చామని, జెడ్ ప్లస్ భద్రత ఉన్నందున ఎస్పీ ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేశారని వివరించారు. అయితే ఆదివారం ఉదయం ఆకస్మికంగా ఉదయం 10 గంటల సమయంలో హెలికాప్టర్ చేరుకుంటుందని సమాచారం వచ్చిందన్నారు. అదే సమయంలో పులివెందుల ప్రాంతంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితుల దృష్ట్యా ఎస్పీ సూచన మేరకు తొలుత మధ్యాహ్నం 3 గంటలకు ల్యాండింగ్‌కు అనుమతించినట్లు తెలిపారు. అయితే అప్పటికే హెలికాప్టర్ గాలిలోకి ఎగిరినట్లు ఆపరేటర్ నుంచి సమాచారం రావడంతో, ప్రయాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉదయం 9.45 గంటలకు ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు.

హెలికాప్టర్ గాలిలోకి ఎగిరిన తర్వాత తిరిగి వెళ్లాలని లేదా వేరే ప్రాంతానికి మళ్లించాలని ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఈ విషయంలో ఎలాంటి గందరగోళం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

-పులివెందులలో 47 మంది పోలింగ్ ఏజెంట్ల నమోదు..

పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను అనుమతించలేదన్న ప్రచారంలో వాస్తవం లేదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ఏజెంట్లు ఉదయం 6 గంటలకల్లా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, అభ్యర్థులు ఇచ్చిన అనుమతి పత్రం, గుర్తింపు కార్డు, ఛాయాచిత్రాన్ని సమర్పించి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అధికారులకు అందిన సమాచారం ప్రకారం పులివెందులలోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 47 మంది పోలింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటలలోపే నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య కొంతమంది ఏజెంట్లు వివిధ కారణాలతో పోలింగ్ కేంద్రాలను విడిచివెళ్లినట్లు సమాచారం ఉందన్నారు. మరికొందరు తమ విధుల్లో కొనసాగినట్లు తెలిపారు. ఏ ఒక్క పోలింగ్ ఏజెంట్‌ను గానీ, అభ్యర్థులు అనుమతించిన ప్రతినిధులను గానీ అధికారులు అడ్డుకోలేదని స్పష్టం చేశారు.

-వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా..

పులివెందులలోని అన్ని పోలింగ్ కేంద్రాలను వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల లోపలి పరిస్థితులను వెబ్‌కాస్టింగ్ ద్వారా, బయట పరిస్థితులను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. పోలింగ్ ఏజెంట్లను బలవంతంగా బయటకు పంపినట్లు గానీ, దౌర్జన్యానికి పాల్పడినట్లు గానీ ఎలాంటి ఘటనలు ఈ దృశ్యాల్లో నమోదు కాలేదన్నారు. ఈ విషయంపై సంబంధిత రిటర్నింగ్



అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

-ప్రజలు నిర్భయంగా ఓటు వేయచ్చు.

జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో 560 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. కొన్ని శాంతిభద్రతలకు సంబంధించిన ఘటనలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని 100 మీటర్ల వెలుపల చోటుచేసుకున్నప్పటికీ, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగలేదన్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికి జిల్లాలో సుమారు 50 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో, ఇతర ప్రసార మాధ్యమాల్లో వస్తున్న ప్రచారాలను చూసి ఓటర్లు అయోమయానికి గురికావద్దని, ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఓటింగ్‌ను బహిష్కరించిన వైఎస్ జగన్

-రీపోలింగ్ నిర్వహిస్తేనే ఓటు వేస్తా

-అధికార పార్టీ చేతుల్లో తోలుబొమ్మలుగా మారిన ఈసీ,యంత్రాంగం

-ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం న్యాయపోరాటం

-రాష్ట్రంలో ఎన్నికల వ్యవస్థ దిగజారిన తీరుపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం

-వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త నవంబర్ 01:

ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలను, వ్యవస్థల దిగజారుడుతనాన్ని నిరసిస్తూ తన ఓటు హక్కును వినియోగించుకోకూడదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల ప్రక్రియ పూర్తిగా అప్రజాస్వామికంగా మారిందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటు వేయడం అంటే తప్పుడు విధానాలకు ఆమోదముద్ర (రాటిఫై) వేసినట్లే అవుతుందన్నారు.న్యాయం, ధర్మం,మనస్సాక్షికి లోబడి రీపోలింగ్ నిర్వహిస్తేనే వచ్చి ఓటు వేస్తానని,అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన విలువ ఉంటుందని స్పష్టం చేశారు.?రాష్ట్రంలో ఎన్నికల వ్యవస్థ దిగజారిన తీరుపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామ ని,సమగ్ర సంస్కరణల ద్వారానే వ్యవస్థను చక్కదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు నామినేషన్ వేసే హక్కును, ఓటు హక్కును



కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తులో ప్రజలకు ఆస్తి హక్కులు కూడా దక్కకుండా పోతాయని హెచ్చరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నుంచి కలెక్టర్లు,ఎస్పీలు, ఆర్వోల వరకు యంత్రాంగమంతా చంద్రబాబు నాయుడు చేతిలో తోలుబొమ్మలుగా మారిందని జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సంఘం పూర్తి స్వతంత్రంగా,పారదర్శకంగా వ్యవహరించినప్పుడే ప్రజాస్వామ్యం మనగలుగుతుందని జగన్‌మో హన్‌రెడ్డి పునరుద్ఘాటించారు.

కమల్ అమృత్ వాణి -303



సార్వజనీనస్థలే యత్ర పరసౌకర్యమాదరః।
తత్రైవ నాగరికతా వ్యవహారే ప్రతిబింబతి।।
తాత్పర్యం: ప్రజలు కలిసి ఉపయోగించే సార్వజనీన ప్రదేశాలు మన సామాజిక సంస్కారానికి ప్రతిబింబాలు.బస్సు,రైలు,ఆసుపత్రి,గ్రంథాలయం వంటి చోట్ల మన ప్రవర్తనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.వరుసలో నిలబడటం, ఇతరులకు దారిఇవ్వడం,అవసరమైనవారికి స్థలం కల్పించడం మంచి పౌర లక్షణాలు.బహిరంగ ప్రదేశాల్లో పెద్దగా మాట్లాడటం, ఇతరులకు ఇబ్బంది కలిగించడంఅనుచితం. మన సౌకర్యం కోసం ఇతరుల హక్కులను విస్మరించకూడదు. ప్రజా ప్రదేశాలను అందరూ సమానంగాఉపయోగించుకునేలా చూడాలి.చిన్నపిల్లల,వృద్ధుల,దివ్యాంగుల అవసరాలను గమనించడం మన బాధ్యత.నాగరికత అనేది గొప్ప మాటల్లో కాదు, నిత్యజీవితంలోని చిన్న ప్రవర్తనల్లో కనిపిస్తుంది. ఇతరుల సౌకర్యాన్ని గౌరవించినప్పుడే సమాజ జీవనం సౌహార్దంగా సాగుతుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

32వ డివిజన్‌లో పోలింగ్ సరళిని పరిశీలించిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి





తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 1 నవంబర్

తిరుపతి నగరంలోని 32వ డివిజన్‌లో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి స్వయంగా సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి , గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ కూటమి అభ్యర్థి తో కలిసి నిశితంగా గమనించి,ఓటు వేసేందుకు విచ్చేసిన స్థానిక ప్రజలతో మాట్లాడి, పోలింగ్ జరుగుతున్న తీరుపై ఆరా తీశా

కూటమి అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

-గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తాం కూటమి అభ్యర్థులు



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 1 నవంబర్

ఎస్ఆర్ పురం మండలం వేణుగోపాలపురం సెగ్మెంట్లో ఎంపీపీ అభ్యర్థి గంధమనేని జయశంకర్ నాయుడు జెడ్పీటిసి అభ్యర్థి జయంతి గుండయ్య , ఎంపీటీసీ అభ్యర్థి కవిత, మాధవరెడ్డి తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి గ్రామస్తులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేసి రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, బల్లాల దేవరాజుల నాయుడు,మాజీ ఎంపీటీసీ ఆరిమాని గంగమ్మ తల్లి వైస్ చైర్మన్ వెంకటరామయ్య, సింగల్ విండో డైరెక్టర్ నాగరాజు, మాజీ సర్పంచ్ కుప్పయ్య,నాయకులు నోమేష్ రెడ్డి, మధు, లోకేష్ దశరథన్, ఢిల్లీ, వంశీ, గజేంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిత్తూరు నగరంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్

-ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది: ఎంపీ దగ్గుమళ్ళ

-ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



చిత్తూరు కార్పొరేషన్ కదిలించే వార్త 1 నవంబర్

చిత్తూరు నగరంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఆదివారం కూటమి నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిత్తూరు పార్లమెంట్ సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ తో కలిసి నగరంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు కల్పించిన వసతులను, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లతో ఎంపీ ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ: ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిది ఓటు హక్కు. నగర భవిష్యత్తును, అభివృద్ధిని నిర్ణయించే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలిఅని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు, కూటమి ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం

-నవంబర్ 2, 3 తేదీల్లో ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

వేంపల్లె నవంబర్ 1 (కదిలించే వార్త):

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు--2026 విధుల్లో నియమితులైన ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు వేంపల్లి మండలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.ఈ మేరకు నవంబర్ 2, 3 తేదీల్లో వేంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది.ఎన్నికల విధులకు సంబంధించి నియామక ఉత్తర్వులు పొందిన ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్దేశించిన తేదీలు, సమయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో కోరారు.పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులో నమోదు చేయాల్సిన పోలింగ్ స్టేషన్ నంబరు, ఓటరు వరుస సంఖ్య (సీరియల్ నంబర్) వివరాల కోసం సంబంధిత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)ను సంప్రదించాలని సూచించారు.

పులివెందులలో వైసీపీ గూండాగిరి- ప్రజాస్వామ్యంపై దాడి!



బీటెక్ రవి పులివెందుల కదిలించే వార్త నవంబర్ 1

పులివెందలలో మున్సిపల్ పోలింగ్ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వైసిపి గుండాలను రప్పించి కర్రలు, కత్తులతో అరాచకం సృష్టిస్తున్నారని టీడీపీ నేత బీటెక్ రవి ఆరోపించారు. వెంకటాపురం, వెలమలపల్లి, గర్ల్స్ హైస్కూల్, జూనియర్ డిగ్రీ కాలేజీల్లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇష్టారీతిగా రిగ్గింగ్ చేస్తున్నారని తెలిపారు. అవినాష్ రెడ్డి, దుశ్యంత్ రెడ్డి ప్రతి బూత్ ను విజిట్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, తనను హౌస్ అరెస్ట్ చేశారని పేర్కొంటూ ఈ అరాచకాన్ని అరికట్టాలని పోలీసులకు, మీడియాకు విజ్ఞప్తి చేశారు.

ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ప్రేరేపిత హింస

-దీఐజీ టీడీపీ కండువా కప్పుకుని పని చేస్తున్నారు

-ఎన్నికలు స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యతను గాలికొదిలేశారు.

-ఎంపీ అవినాష్ రెడ్డి ధ్వజం

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 1



పులివెందులలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పక్కదారి పట్టిందని కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక పోలింగ్ పరిస్థితులపై మీడియాతో మాట్లాడిన ఎంపీ రాష్ట్ర యంత్రాంగం మరియు పోలీసుల తీరుపై నిప్పులు చెరిగారు.పులివెందులలో జరుగుతున్న ఘటనలు ప్రజాస్వామ్యబద్ధంగా లేవని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న హింస అని ఎంపీ ఆరోపించారు.దీఐజీ స్థాయి అధికారి టీడీపీ కండువా వేసుకున్న నాయకుడి కంటే ఎక్కువగా ఆ పార్టీ కోసం పనిచేస్తున్నారని,పోలీసులే అధికార పార్టీ ఆదేశాలను అమలు చేస్తున్నారని విమర్శించారు.అధికారం అనేది ప్రజలకు మంచి చేయడానికి,ఎన్నికలను స్వేచ్ఛగా,పారదర్శకంగా నిర్వహించడానికి మాత్రమే ఉండాలి కానీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓటర్లను, పోలింగ్ ఏజెంట్లను,చివరికి మీడియా ప్రతినిధులను కూడా అడ్డుకోవడం దారుణం అని ఎంపీ పేర్కొన్నారు. ఉదయం నుంచే ఆధారాలతో సహా ఎన్నికల అధికారులు, కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని,పోలీసులు కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

పులివెందులలో ప్రజాస్వామ్యం ఎక్కడ

-యర్రగుడిపల్లి ఓటర్ల ఆవేదన -- 18వ వార్డులో పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 1



పులివెందుల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ వేళ యర్రగుడివల్లి (18వ వార్డు) పరిధిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసేందుకు వెళ్తున్న స్థానిక ఓటర్లను కొందరు అడ్డుకుంటున్నారని, దీనికి పోలీసు యంత్రాంగం కూడా వత్తాసు పలుకుతోందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యర్రగుడిపల్లి 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాళ్ళ భాస్కర్ అన్నకు మద్దతుగా నిలుస్తున్న ప్రజలను,ఓటర్లను పోలింగ్ కేంద్రాల వద్దకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ ప్రజాస్వామ్య హక్కును కాలరాసే విధంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవించాల్సిన పోలీస్ యంత్రాంగం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఓటర్లు మండిపడ్డారు.ఎన్నికల్లో పోటీ చేసేది రాజకీయ పార్టీలా? లేక అధికార పార్టీకి అండగా నిలుస్తూ పోలీస్ యంత్రాంగం కూడా ఓ పక్షంగా మారిపోయిందా?అంటూ స్థానికులు ఘాటుగా ప్రశ్నించారు.ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికార యంత్రాంగమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సామాన్య ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నిస్తున్నారు.భయాందోళనలు లేని వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితి లేకుండా పోయిందని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల చైర్ పర్సన్ అభ్యర్థి గీత కుమారి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 1



పులివెందులలోని అహోబిలాపురం నందు పులివెందుల కూటమి చైర్పర్సన్ అభ్యర్థి గీతా కుమారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదివారం పులివెందులలో పురపాలక ఎన్నికలకు సంబంధించి ఉదయం నుంచి ప్రారంభమై ఐదు గంటల వరకు సజావుగా జరిగాయి. వాటిలో భాగంగా ఉదయం పులివెందుల కూటమి చైర్పర్సన్ అభ్యర్థి గీతా కుమారి అహోబిలాపురం నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ఓటు హక్కు అత్యంత ప్రాముఖ్యమైనదని ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యబద్ధమైన నేతలను మరియు ప్రభుత్వాలను ఎన్నుకోవచ్చునని తెలియజేసి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

పులివెందుల మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్ జగన్ ధర్నా

-పులివెందుల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తత

-వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అడ్డుకోవడంపై ఆగ్రహం..

-ఆర్వో,ఆర్డీవోలకు వినతిపత్రం అందజేత

-మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 1





పులివెందుల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల నడుమ కొనసాగుతోంది.పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ తరపున విధులు నిర్వర్తించాల్సిన ఏజెంట్లు, కౌన్సిలర్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు బెదిరింపులకు గురిచేస్తూ అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా రంగంలోకి దిగారు.మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో చిన్నయ్యలను స్వయంగా కలిసి ఆయన లిఖితపూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు.అధికార యంత్రాంగం,పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయింపు వినతిపత్రం అందజేసిన అనంతరం,తమ పార్టీ ఏజెంట్లను వెంటనే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు.దాదాపు 70 మందికి పైగా వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను పోలింగ్ బూత్‌లకు చేరకుండా భౌతికంగా అడ్డుకోవడం,పలువురిపై దాడులకు పాల్పడటం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని ఆయన ధ్వజమెత్తారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నేతలు,భారీ సంఖ్యలో శ్రేణులు పాల్గొన్నారు.అధికార పార్టీ నేతలు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపైనే దౌర్జన్యాలు చేస్తున్నారని నేతలు మండిపడ్డారు. తక్షణమే ఎన్నికల కమిషన్ కలుగజేసుకుని నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని,అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జగన్ ధర్నాతో మున్సిపల్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

పులివెందులలో దాడులు చేయడం పెద్ద పని కాదు

-మేము గ్రీన్ సిగ్నల్ ఇస్తే టీడీపీ వాళ్లు బయటకు కూడా రారు

-ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రజాప్రతినిధులుగా బాధ్యతాయుతంగా ఉంటాం

-వైఎస్ జగన్ వ్యాఖ్యలు

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 1

ఇదే పులివెందులలో దాడులు చేయడం పెద్ద పని కాదు.మేము కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చామంటే దాడులు జరుగుతాయి,టీడీపీ వాళ్లు ఎవరూ కూడా ఇక్కడి నుంచి బయటకు కూడా పోకుండా జరుగుతాయి.కానీ దానివల్ల మనం ఏం సాధిస్తాం?" అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పులివెందులలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలతో కలిసి పులివెందుల ఆర్ఓ ఆఫీసులో బైఠాయించిన సందర్భంలో జగన్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రజాప్రతినిధులుగా బాధ్యతాయుతంగా ఉండాలని జగన్ పేర్కొన్నారు.మనం ప్రజలను ప్రతిబింబించే ప్రజాప్రతినిధులం నాలాంటి వాడు ఎప్పుడూ అటువంటి పిలుపులు ఇవ్వకూడదు. ఇలాంటి పనులు ఎప్పుడూ జరగకూడదు, చేయకూడదు. ప్రజాస్వామ్యంలో ఈ విలువలు పాటించడం అత్యంత ముఖ్యం అని జగన్ వ్యాఖ్యానించారు. హింస,దాడుల సంస్కృతికి తాము వ్యతిరేకమని, ప్రజాస్వామ్యబద్ధంగానే ప్రజల పక్షాన నిలబడతామని ఆయన స్పష్టం చేశారు.

పురపోరు ఎన్నికల తీరుపై జగన్మోహన్ రెడ్డి ఆగ్రహం

-ప్రజలను రక్షించాల్సిన వారే భక్షిస్తే ఎలా

-బీహార్ పరిస్థితులు ఆంధ్రప్రదేశ్లో రూపుదిద్దుకుంటున్నాయి

-ఏజెంట్లను అడ్డుకొని బూత్ క్యాప్చరింగ్ ద్వారా ఎన్నికలు జరిగాయి

పులివెందుల కదిలించే వార్త నవంబరు 1



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజల హక్కులను రక్షించాల్సిన పోలీసులే బక్షిస్తున్నారని, గతంలో బీహార్ పరిస్థితులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవలంబిస్తున్నారని, పోలీసులు మరియు గుండాల సహాయంతో ఏజెంట్లను అడ్డుకొని బూత్ క్యాప్చరింగ్ తో అలజడులు సృష్టించారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికార యంత్రాంగం మరియు కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పులివెందుల వచ్చిన జగన్, భాకరాపురంలోని తన నివాసంలో అత్యవసర మీడియా సమావేశం నిర్వహించి సంచలన ఆరోపణలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 చోట్ల వైఎస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని జగన్ మండిపడ్డారు. ఏజెంట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని,బాధిత ఏజెంట్లను వెంటబెట్టుకుని నేరుగా రిటర్నింగ్ అధికారి వద్దకు వెళ్లి గట్టిగా నిలదీస్తామని స్పష్టం చేశారు.

-అధికార యంత్రాంగం,

కలెక్టర్,ఎస్పీ,ఎన్నికల కమిషన్ అధికారుల పర్యవేక్షణలోనే అక్రమాలు సాగుతున్నాయని, పోలీసులు అధికార టీడీపీకి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం బూత్‌లలో సీసీటీవీ లైవ్ ఫుటేజ్ ఏర్పాట్లు సరిగ్గా లేవని, పలుచోట్ల దొంగ ఓట్లు వేస్తున్నారని విమర్శించారు. అక్రమాలను ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై దాడులు చేసి కెమెరాలను ధ్వంసం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. తన పర్యటనను అడ్డుకోవడానికి అధికారులు అత్యంత దారుణంగా వ్యవహరించారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెలికాప్టర్ టేకాఫ్ అయి గాల్లో ఉండగా పులివెందులలో ల్యాండింగ్ పర్మిషన్ రద్దు చేశారని మధ్యాహ్నం 3 గంటల తర్వాతే ల్యాండ్ కావాలని ఏవియేషన్ శాఖకు ఫోన్లు చేశారన్నారు.ఇప్పటికే నిన్ననే అనుమతి ఇచ్చారని,గాల్లో ఉన్న హెలికాప్టర్‌ను ఆపలేమని పైలట్లు స్పష్టం చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ల్యాండ్‌కు ఒప్పుకున్నారు అని వివరించారు.రాష్ట్రంలో పాలన,వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలాయని విమర్శించారు.ప్రజలను కాపాడాల్సిన వారే భక్షించే విధంగా అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తేనే సమాజంలో నక్సలిజం పుడుతుందని పెద్దలంతా కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్నారు అని హెచ్చరించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, పాలకులు తమ మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని డిమాండ్ చేశారు.?ఓటర్లందరూ ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వైఎస్ జగన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో జగన్ వెంట జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, దుశ్యంత్ రెడ్డి, ప్రమీలమ్మ మరియు ఇతర వైకాపా నేతలు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ పిలుపు

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 01 నవంబర్



కార్వేటినగరం మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజా అభ్యున్నతే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆదరించడంతో పాటు, కూటమి సర్కార్ బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడీ నెల్లూరు శాసనసభ్యులు థామస్ ఓటర్లకు పిలుపునిచ్చారు. జీడీ నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండలంలోని జీలవారి కండ్రిక, ఆర్ కే వి బి పేట మరియు దాని వరిసర ప్రాంతాలలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు,ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం గ్రామానా తిరుగుతూ, ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేవడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజల నుంచి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మద్దతుదారులను ఆదరించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి బలవరచాలని కోరారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని, గ్రామాల ప్రగతి కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల నుంచి కూటమి నాయకులకు ఘన స్వాగతం లభించింది.

నాగూర్‌లో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కల్లూరు చంద్ర ఓబుల్ రెడ్డి

వేంపల్లె నవంబర్ 1 (కదిలించే వార్త):





నాగూర్ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వేంపల్లె మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వేంపల్లె వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కల్లూరు చంద్ర ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

పులివెందుల మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్ జగన్ ధర్నా







-పులివెందుల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తత

-వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అడ్డుకోవడంపై ఆగ్రహం..

-ఆర్వో ఆర్డీవోలకు వినతిపత్రం అందజేత

-మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 1

పులివెందుల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల నడుమ కొనసాగుతోంది.పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ తరఫున విధులు నిర్వర్తించాల్సిన ఏజెంట్లు, కౌన్సిలర్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు బెదిరింపులకు గురిచేస్తూ అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా రంగంలోకి దిగారు.మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో చిన్నయ్యలను స్వయంగా కలిసి ఆయన లిఖితపూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు.అధికార యంత్రాంగం,పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయింపు వినతిపత్రం అందజేసిన అనంతరం,తమ పార్టీ ఏజెంట్లను వెంటనే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు.దాదాపు 70 మందికి పైగా వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను పోలింగ్ బూత్‌లకు చేరకుండా భౌతికంగా అడ్డుకోవడం,పలువురిపై దాడులకు పాల్పడటం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని ఆయన ధ్వజమెత్తారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నేతలు,భారీ సంఖ్యలో శ్రేణులు పాల్గొన్నారు.అధికార పార్టీ నేతలు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపైనే దౌర్జన్యాలు చేస్తున్నారని నేతలు మండిపడ్డారు. తక్షణమే ఎన్నికల కమిషన్ కలుగజేసుకుని నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని,అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జగన్ ధర్నాతో మున్సిపల్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా జరగాలి

-పార్టీలు, నాయకుల కంటే ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణే ముఖ్యం..

ఎన్నికల నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలి: వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి పోలేపల్లి గణేష్

వేంపల్లె నవంబర్ 1 (కదిలించే వార్త):

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలతో పాటు రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలకు అద్దం పట్టేలా జరగాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల కార్యదర్శి పోలేపల్లి గణేష్ అన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రజాస్వామ్య స్ఫూర్తి, పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి అత్యంత ముఖ్యమని పేర్కొ న్నారు .ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనేవి కేవలం అధికార మార్పిడికి సంబంధించిన ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజలు తమకు నచ్చిన నాయకులను స్వేచ్ఛగా ఎన్నుకునే రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ఆ హక్కుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగం, పోలీసు అధికారులు, రాజకీయ నాయకులపై ఉందన్నారు.ఎన్నికల సమయంలో అధికారంలో ఉన్నవారు, ప్రతిపక్ష నాయకులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఎన్నికల నిబంధనలు సమానంగా వర్తించాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టం, నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగితే వాటిపై పారదర్శకంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపాలిటీ ఎన్నికలు కావచ్చు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు కావచ్చు, గ్రామపంచాయతీ ఎన్నికలు కావచ్చు.. ఏ ఎన్నిక జరిగినా ప్రజలకు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణం ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో అధికార దుర్వినియోగం, పక్షపాత ధోరణి, బెదిరింపులు, అక్రమాలకు తావుండకూడదని అభిప్రాయపడ్డారు.వ్యక్తులు మారవచ్చు.. పార్టీలు మారవచ్చు.. ప్రభుత్వాలు మారవచ్చు.. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలు మాత్రం బలంగా ఉండాలని పోలేపల్లి గణేష్ పేర్కొన్నారు. కొందరి చర్యల వల్ల వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం సడలితే అది భవిష్యత్తు తరాలపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. రాజకీయ నాయకులు పదవులు, అధికారాల కంటే ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ఒక్క రాజకీయ పార్టీ బాధ్యత మాత్రమే కాదని, అధికారులు, ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని వైఎస్సార్‌సీపీ వేంపల్లి మండల కార్యదర్శి పోలేపల్లి గణేష్ కోరారు.



ఘనంగా వాకర్స్ హెల్త్ క్లబ్ రజితోత్సవాలు











-వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త కొండబాబుకు ఘన సన్మానం

-ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ

జగ్గంపేట,నవంబర్ 1 (కదిలించే వార్త):

స్థానిక గోకవరం రోడ్డులో గల యు టి ఎఫ్ భవనము నందు క్లబ్ అధ్యక్షుడు వి. వీర్రాజు అధ్యక్షతన జగ్గంపేట వాకర్స్ హెల్త్ క్లబ్ రజితోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త కొండబాబు ను దుస్సాలువ , అభినందన పత్రం , పూలమాలలతో ఘనంగా సన్మానించారు .ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలోనే ఈ సంవత్సరం రజితోత్సవాలు జరుపుకుంటున్న రెండవ క్లబ్ మన వాకర్ హెల్త్ క్లబ్ జగ్గంపేట అని , దీనిని 2001 లో ఆనాటి ఇంటర్నేషనల్ అధ్యక్షులు సుంకర అల్వార్ దాస్ చేతుల మీదుగా ప్రారంభించి నేటి వరకు వేలాది సేవా కార్యక్రమాలతో అత్యంత సమర్థవంతంగా నిర్వహించబడుతున్న క్లబ్ జగ్గంపేట వాకర్స్ హెల్త్ క్లబ్ అని పేర్కొన్నారు. ఈ విధంగా క్లబ్బు ను నడిపించుట లో కొత్త కొండబాబు సేవలు మరువ లేమని , వారు ఫౌండర్ అధ్యక్షులుగా ఉండడం మన అదృష్టమని పేర్కొన్న న్నారు.ఈ సంవత్సరం తో వాకర్స్ ఇంటర్నేషనల్ స్థాపించి 40 సంవత్సరాలు , అలాగే మన క్లబ్బు స్థాపించి 25 సంవత్సరాలు పూర్తైనందున రజితోత్సవాలు జరుపుకుంటున్నామని , ఈ సందర్భంగా రెండు న్నర లక్షల రూపాయల తో ఆర్టీసీ కాంప్లెక్స్ లో కూలర్ మరియు ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని నిత్యం వేలాదిమంది ప్రయాణికులకు దాహార్తిని తీరుస్తున్నామని , ఎమ్మార్వో , సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాల్లో కక్ష్య దారుల కొరకు సిమెంట్ బెంచీలు వేయించామని, ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ , భోజనాలు లాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈరోజు కూడా 25 మంది నిరుపేదలకు దుప్పట్లో పంచడం జరిగిందని 25 మొక్కలను బాలాజీ నగర్ లో గల పార్కులో నాటడం జరిగిందని పేర్కొన్నారు.సీనియర్ వాకర్ రెడ్డి సుబ్బారాయుడు , చంద్రమౌళి వెంకట శాస్త్రి , డాక్టర్ ఎంఎస్ బాలగంగాధర్, యం. మల్లేశ్వరరావు తదితరులు ఈనాటి వరకు కొత్త కొండబాబు గారు చేపట్టిన అనేక కార్యక్రమాలు వివరించి శు భాకాంక్షలు తెలిపిరి. క్యాబినెట్ ట్రెజరర్ వెల్సా నాగ సత్య , బుల్ టెన్ ఎడిటర్ ముమ్మిడివరం సురేష్ లు మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా కోడూరి రంగారావు ఇంటర్నేషనల్ అధ్యక్షులుగాను ,కుమ్మరిగంటి మంగన్న , సమ్మెట సాయిరాం , నేటి మన గవర్నర్ తోలేటి సూర్యనారాయణ లాంటి వారిని నాయకత్వ స్థానాలలో కి తీసుకు వచ్చిన ఘనత కొత్త కొండబాబు కే చెందుతుందని ప్రశంసించారు.వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ ఈ క్లబ్ పాతిక సంవత్సరాల్లో సుమారు వదిహేను మంది అధ్యక్షులు చక్కగా పనిచేశారని వారంతా మంచి పేరు తీసుకొచ్చారని ఇందులో నా గొప్పదనం ఏమీ లేదని నా మాట ను వారంతా గౌరవించారని , ప్రతి సభ్యుడు సహకరించడం వల్లనే ఇంత ఘనంగా ఈరోజు ఈ రజితోత్సవాలు జరుపు కుంటున్నామని తెలిపిరి. తరువాత క్లబ్బులో గల అందరి సభ్యులకు రజతోత్సవ మెడల్ , సాలువాతో సత్కరించారు. అనంతరం వాకర్స్ ఇంటర్నేషనల్ 40 వసంతాల వేడుక మరియు రజితోత్సవ సంబరాల్లో భాగంగా అతిథులు కేక్ ని కట్ చేసి శు భాకాంక్షలు తెలిపిరి.తరువాత కొత్త కొండ బాబు అతిథులుగా పాల్గొన్న డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ను , మాజీ జిల్లా గవర్నర్ సమ్మెట సాయిరాం ను , క్యాబినెట్ సెక్రటరీ ఎం మల్లేశ్వరరావు ను , క్లబ్ వ్యవస్థాపక కోశాధికారి వెల్సా నాగ సత్యను , బుల్లెట్ ఎడిటర్ ముమ్మడివరపు సూర్యనారాయణ మూర్తి (సురేష్) తదితరులను ఘనంగా దుస్సాలువ , మెమెంటో లతో సత్కరించారు.తొలిత క్లబ్ కార్యదర్శి మానేపల్లి సతీష్ ముఖ్య అతిథులను వేదిక మీద ఆహ్వానించి , ఈ సంవత్సర కాలంలో క్లబ్బు చేసిన కార్యక్రమాలను వివరించిరి.ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్స్ వెంట్రాప్రగడ రాధాకృష్ణ రావు , పి .జోగి రాజు , బొండా వీర సత్య , బొట్టా అప్పలరాజు , కొత్త నాగ పండు , ఇల్ల బుద్ధ జి , సింగంశెట్టి వెంకన్న బాబు , కంటే ఉదయ భాస్కర చౌదరి , నెట్టాల శ్రీనివాస్ , కృష్ణ రెడ్డి, మానేపల్లి సాయి , మానేపల్లి వెంకటేశ్వరరావు , వెంకట్ , రాజు , తమిళ్ తంబి అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

రామయ్యపాలెంలో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

గండేపల్లి నవంబర్ 1 కదిలించే వార్త :

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామయ్యపాలెం గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గని లక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీ అభ్యర్థి కేతన వెంకన్న చౌదరి బాబీ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ప్రజలను, ఓటర్లను నేరుగా కలిసి తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గని లక్ష్మి శ్రీనివాస్‌కు, ఎంపీటీసీ అభ్యర్థి కేతన వెంకన్న చౌదరి బాబీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికీ వెళ్లి తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేస్తూ ప్రజల మద్దతు కోరారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో అభ్యర్థుల ప్రచారం కొనసాగుతోంది.



బ్రహ్మంగారిమఠంలో కూటమి ప్రచారం జోరు

-టీడీపీ జడ్పిటిసి అభ్యర్థి నాగిపోగు పుల్లయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

-మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త నవంబర్ 1

బ్రహ్మంగారిమఠం మండల జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య విజయానికి మద్దతుగా ఆదివారం బ్రహ్మంగారిమఠం పట్టణంలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్, స్థానిక మండల టీడీపీ మరియు కూటమి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామాల శ్రేయస్సు, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసే టీడీపీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల టీడీపీ, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజల తీర్పును జీర్ణించుకోలేక డ్రామాలు



బీటెక్ రవి

పులివెందులలో జరుగుతున్న ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్న వారి కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందులలో ఓటింగ్‌కు అడ్డంకులు సృష్టిస్తూ, ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని చూస్తున్న వారి డ్రామాలు ఇకపై సాగవు. పులివెందుల మున్సిపల్ కార్యాలయం వద్ద మేము చేపట్టిన ధర్నా కేవలం న్యాయం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే. ప్రజల తీర్పును జీర్ణించుకోలేక, ఎన్నికల కమిషన్ పై, ప్రభుత్వంపై బురద జల్లేందుకే కొందరు అల్లరకు పాల్పడుతున్నారు. దొంగ ఓట్లు, రిగ్గింగ్ సంస్కృతికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది. పులివెందుల ప్రజల గొంతుకగా, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగదు! అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో వైసీపీ ఎన్నికల ప్రచారం

-ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపు

-ర్యాలీలో పాల్గొన్న జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం





జగ్గంపేట,నవంబర్ 1 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార ర్యాలీ అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ తోట నరసింహం ముఖ్య అతిథిగా విచ్చేసి, విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో తోట నరసింహం నాయకత్వంలో భారీ బైక్, పాదయాత్ర ర్యాలీ కొనసాగింది. దారి పొడవునా పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తోట నరసింహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థ ధ్వజమెత్తారు. ప్రజలను మభ్యపెట్టి తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రెండేళ్ల కాలం వృథా చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, మహిళలకు 1500 ఇస్తామన్న హామీలు, పింఛన్ల తదితర అంశాలపై ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో కూటమి పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. అందువల్ల రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థి రావుల గణేష్ రాజాను, అలాగే స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ విజయన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ఎంపీటీసీ అభ్యర్థులు, స్థానిక సర్పంచ్‌లు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గండేపల్లిమండలవ్యాప్తంగా కూటమి విస్తృత ప్రచారం



గండేపల్లి,నవంబర్ 1 (కదిలించే వార్త):

గండేపల్లి మండలంలోని నీలాద్రిరావుపేట, తాళ్లూరు, మల్లేపల్లి, ఉప్పలపాడు, సుబ్బయ్యమ్మపేట గ్రామాల్లో కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రచారంలో పాల్గొన్నారు.జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గల్లి లక్ష్మీ శ్రీనివాస్‌తో పాటు ఆయా గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గ్రామాలకు చేరుకున్న సందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఓట్లు వేసి గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు.

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది..

-ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం అనంతపురం నగరంలోని 30వ డివిజన్, 3వ పోలింగ్ బూత్ లో రేపు రీ-పోలింగ్..

-30వ డివిజన్, 3వ పోలింగ్ బూత్ లో ఓటర్లు అందరూ రేపు ఎలాంటి సందేహాలు లేకుండా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

-ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

-జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ పోలింగ్ ప్రక్రియ సున్నితంగా, ప్రశాంతంగా పూర్తయింది..

-జిల్లా ఎస్పీ పి.జగదీష్..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, నవంబర్ 01 :

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి 10:30 గంటలకు అనంతపురం నగరంలోని ఎన్.ఎస్.బి.ఎన్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రెస్ మీట్ నిర్వహించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీలలో కలిపి మొత్తం 6 చోట్ల నేడు పోలింగ్ నిర్వహించబడిందన్నారు. అన్ని పోలింగ్ పార్టీలు రిసెప్షన్ కేంద్రాలకు వెనక్కి రావడం జరిగిందని, రిసెప్షన్ ప్రక్రియ, స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు సుమారు 95 శాతం వరకు పూర్తి చేయబడ్డాయన్నారు. పోల్డ్ బ్యాలెట్ బాక్సులు అన్నీ సక్రమంగా లోవల భద్రవరచబడ్డాయన్నారు. మరో అరగంటలో జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల సీలింగ్ ప్రక్రియ కూడా పూర్తి కానుందన్నారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ పరంగా ఎన్నికలు చాలా వరకు ప్రశాంతంగా జరిగాయన్నారు.

-ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం అనంతపురం నగరంలోని 30వ డివిజన్, 3వ పోలింగ్ బూత్ లో రేపు రీ-పోలింగ్..:

– ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం అనంతపురం నగరంలోని 30వ డివిజన్, 3వ పోలింగ్ బూత్ లో రేపు రీ-పోలింగ్ జరగనుందని తెలిపారు. ఈరోజు 30వ డివిజన్, 3వ పోలింగ్ బూత్ లో జరిగిన పోలింగ్లో మాత్రం కొద్దిగా ఇబ్బందికరమైన పరిస్థితి ఉండటం వల్ల, ఎస్ఈసీ (గురువారం) ఆదేశాల ప్రకారం ఆ ఒక్క పోలింగ్ బూత్‌లో రేపు రీ-పోలింగ్ నిర్వహించబడుతుందన్నారు. దీనికి సంబంధించిన ప్రింటింగ్, కొత్త రిజర్వ్ నుండి పోలింగ్ పార్టీ ఏర్పాటు చర్యలు తీసుకోబడ్డాయన్నారు. 30వ వార్డు 3వ బూత్‌లో రీ-పోలింగ్ ఏర్పాట్లు జరుగుతున్నందున, ఆ బూత్ ఓటర్లు అందరూ రేపు ఎలాంటి సందేహాలు లేకుండా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు. రీపోలింగ్ పై తాము విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని, ప్రచార మాధ్యమాల ద్వారా కూడా అవగాహన కల్పించాలని కోరారు. – జిల్లా వ్యాప్తంగా ఎన్నికల పోలింగ్ ను అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, తాడిపత్రి మున్సిపాలిటీ మరియు గుంతకల్ మున్సిపాలిటీలలో ప్రతి లొకేషన్‌లోనూ సీసీ కెమెరాలు (అదనంగా బయట కూడా) ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు రకాల కంట్రోల్ రూమ్‌లు (మున్సిపాలిటీ, పోలీస్ ఎస్పీ గారి ఆధ్వర్యంలో డ్రోన్/ఫీడ్స్, కలెక్టరేట్) ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 62 శాతం వరకు ఫైనల్ పోలింగ్ ఫిగర్స్ నమోదయ్యాయని, తాడిపత్రి, గుంతకల్ ప్రాంతాలలో అత్యధిక పోలింగ్ నమోదు కాగా, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో కొద్దిగా తక్కువ పోలింగ్ నమోదైందన్నారు. – ఎన్నికల నిర్వహణలో సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీసు సిబ్బందికి మరియు మీడియా మిత్రులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కౌంటింగ్ రోజున కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. – ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీల్లో పోలింగ్ ప్రక్రియ సున్నితంగా, ప్రశాంతంగా పూర్తయిందన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా సుమారు 6,000 మందికి పైగా ప్రభుత్వ సిబ్బంది పాలువంచుకున్నారన్నారు. క్యూ లైన్ల నిర్వహణ కోసం అదనంగా 1,700 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. గత 48 గంటలుగా దాదాపు 1,800 మంది పోలీసు సిబ్బంది విరామం లేకుండా విధులు నిర్వర్తించారని, సివిల్ పోలీసులతో పాటు ఆర్=, ఆర్ఆర్ఆ మరియు స్పెషల్ పార్టీ బలగాలను, రూట్ మొబైల్స్, ట్రైకింగ్ ఫోర్సెస్, ఆ=ఇ బృందాలను రంగంలోకి దించామన్నారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 30 డ్రోన్ కెమెరాలు, ఇతర చిన్న మున్సిపాలిటీల్లో 15 నుండి 20 డ్రోన్ కెమెరాలను మోహరించామని,సున్నితమైన మరియు అత్యంత సున్నితమైన రూట్లలో 40 బాడీ-వార్న్ (డీశీఎఎ-ఎశీతీఅ) కెమెరాల ద్వారా లైవ్ స్ట్రీమింగ్ చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించామన్నారు. కలెక్టరేట్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు మరియు పోలీస్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా ముమ్మరంగా సీసీటీవీ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 62 శాతం ఫైనల్ పోలింగ్ నమోదైంది. రిసెప్షన్ కేంద్రాల ప్రక్రియ మరియు స్ట్రాంగ్ రూమ్‌ల సీలింగ్ ప్రక్రియ 95 శాతానికి పైగా పూర్తయిందని, అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించడానికి స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీటీవీ లైవ్ ఫీడ్ అందుబాటులో ఉండేలా కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్, 3వ పోలింగ్ బూత్‌లో మధ్యాహ్నం సమయంలో మధ్య కొంతమంది అక్రమంగా లోపలికి ప్రవేశించి, అధికారులను బయటకు పంపి బ్యాలెట్ బాక్స్‌లో ఓట్లు వేయడానికి ప్రయత్నించిన ఘటనపై చర్యలు తీసుకున్నామన్నారు. అక్కడ పోలింగ్ ప్రక్రియ దుర్వినియోగం అవ్వడం వల్ల, పోలింగ్ ఆఫీసర్ డైరీ మరియు కలెక్టర్/ఎస్ఈసీ నివేదికల ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం (గురువారం) ఆదేశాల మేరకు ఆ ఒక్క పోలింగ్ బూత్‌లోనే రేపు రీ-పోలింగ్ నిర్వహించబడుతుందన్నారు. ఈ ఘటనకు కారణమైన బాధ్యులపై ఐడెంటిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి, కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఓటర్లందరూ ఎటువంటి సందేహాలు లేకుండా రేపు స్వచ్ఛందంగా వచ్చి రీ-పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.


వైసీపీ నుండి టీడీపీ లోకి చేరికలు





జగ్గంపేట నవంబర్ 1 (కదిలించే వార్త):

జగ్గంపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల వేళ కూటమి నాయకత్వంపై నమ్మకంతో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి.జగ్గంపేట మండలం నరేంద్రపట్నం గ్రామం నుంచి పదిలం కృష్ణ, పదిలం రాంబాబు ఆధ్వర్యంలో పెండెం ఏసుబాబు గ్రూప్‌కు చెందిన సుమారు 40 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.అదేవిధంగా భావారం గ్రామం నుంచి పదిలం అప్పారావు, పదిలం సత్యనారాయణ స్వామి, కంచి శ్రీను, తదితరులు కంచి కృష్ణార్జున్, పదిలం రాంబాబు ఆధ్వర్యంలో సుమారు 20 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.వారందరికీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ – చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీ నేతలు టీడీపీలోకి



వస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో విశేష ఆదరణ ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.

ధర్మవరం నియోజకవర్గంలో రేపు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం

-బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

-బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో సోమవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం

ధర్మవరం, కదిలించే వార్త, నవంబర్ 01:--

రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, సోమవారం ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో ఎన్డీఏ కూటమి తరపున జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆయా మండలాల్లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కలుసుకొని, వారి విజయానికి సహకరించాలని ఓటర్లను కోరనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి



ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందేలా అభ్యర్థులు పనిచేయాలని ఆయన సూచించారు. బత్తలవల్లి, ముదిగుబ్బ మండలాల్లో నిర్వహించనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్



ఎన్నికల ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో పాల్గొనాలని హరీష్ బాబు కోరారు.

దుద్దుకుంటా.. నోరు అదుపులో పెట్టుకో! అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?'

-మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఫైర్!

-ఐదేళ్లలో పుట్టపర్తికి నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పు.. నేను చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం!"

-రూ.115 కోట్లు, రూ.135 కోట్ల తాగునీటి ప్రాజెక్టులపై నిలదీత..

చిత్రావతి అభివృద్ధికి కేటాయించిన నిధులపై ప్రశ్నలు

-50 వేల ఓట్ల మెజారిటీ సవాల్‌ను గుర్తుచేసిన మాజీ మంత్రి..

మున్సిపల్ ఎన్నికల ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్

పుట్టపర్తి, కదిలించే వార్త, నవంబర్ 01 :

పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఘాటుగా స్పందించారు. పుట్టపర్తి అభివృద్ధి గురించి మాట్లాడే ముందు గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న సమయంలో నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు చేయడం కాదని, అభివృద్ధి పనులపై ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని స్పష్టం చేశారు.ర్పట్టపర్తిలో ఒక్క తారు రోడ్డు అయినా వేశావా? కనీసం తట్టెడు మట్టి అయినా పోశావా? ఒక్క గుంత అయినా పూడ్చావా? ఒక్క కాలువ నిర్మించావా? ఒక్క బోరు అయినా వేయించావా? ప్రజలకు ఉపయోగపడే ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేపట్టావా? అంటూ మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. పుట్టపర్తి అభివృద్ధిపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు.

-90 శాతం సీసీ రోడ్లు నా హయాంలోనే నిర్మించాంలి

తన హయాంలో పుట్టపర్తి, నల్లమాడ ప్రాంతాల్లో 90 శాతానికి పైగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో 80 శాతానికి పైగా రహదారుల నిర్మాణం చేపట్టామని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్ల సౌకర్యం కల్పించామని వివరించారు. అదేవిధంగా ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు పలు నీటి పథకాలను తీసుకొచ్చామని, నియోజకవర్గంలో దాదాపు 90 శాతం ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు తన హయాంలోనే చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇవన్నీ ప్రజల ముందు ఉన్న అభివృద్ధి పనులేనని పేర్కొన్నారు.

--రూ.115 కోట్ల తాగునీటి ప్రాజెక్టు ఎందుకు నిలిచిపోయింది?లి

ఓడీసీ ప్రాంతంలోని మూడు మండలాల ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.115 కోట్లతో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టుపై మాజీ మంత్రి ప్రశ్నలు సంధించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తయి పనులు కూడా ప్రారంభమైనప్పటికీ అనంతరం పనులు ఎందుకు నిలిచిపోయాయని ప్రశ్నించారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోవడానికి కారణాలేమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ల కక్కుర్తి కారణంగా ప్రజలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు.

-రూ.135 కోట్ల పుట్టపర్తి తాగునీటి పథకం ఏమైంది?లి

పుట్టపర్తి పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో రూ.135 కోట్లతో తీసుకొచ్చిన తాగునీటి వథకం పరిస్థితి ఏమిటని నిలదీశారు. మెగా సంస్థ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమైనప్పటికీ ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేయాలనే ఉద్దేశంతో రూపొందించిన ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం ఎందుకు జరిగిందో వివరించాలని అన్నారు.

-చిత్రావతి అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయి?లి

పుట్టపర్తి పట్టణానికి ప్రత్యేక గుర్తింపునిచ్చే చిత్రావతి నది సుందరీకరణ విషయంలోనూ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రశ్నలు లేవనెత్తారు. చిత్రావతి బ్యూటిఫికేషన్ కోసం రూ.5 కోట్లు, రీగ్రేడేషన్ కోసం రూ.2 కోట్లు, కల్చరల్ సెంటర్ నిర్మాణానికి రూ.2 కోట్లు, స్టేడియం అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయించినప్పటికీ ఆయా పనులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. పుట్టపర్తిలో పది ఎకరాల విస్తీర్ణంలో భారీ స్టేడియం నిర్మిస్తామని ప్రకటనలు చేయడం మాత్రమే సరిపోదని, ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారా? అవసరమైన నిధులు కేటాయించారా? స్థలాన్ని పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకున్నారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

-పదవుల గురించి కాదు.. ప్రజలకు చేసిన పనుల గురించి మాట్లాడాలిలి

తన రాజకీయ ప్రస్థానంలో ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా, చీఫ్ విప్‌గా, మంత్రిగా వివిధ బాధ్యతలు నిర్వహించానని పల్లె రఘునాథ్ రెడ్డి గుర్తుచేశారు. పదవులు తనకు అలంకారం కాదని, ప్రజలకు సేవ చేసేందుకు లభించిన అవకాశాలని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టిన పనులే తన రాజకీయ జీవితానికి నిదర్శనమని తెలిపారు. బిల్డర్ల నుంచి వసూళ్లు చేయడం, లేఅవుట్లలో పర్సంటేజీలు తీసుకోవడం, దౌర్జన్యాలకు పాల్పడడం తన రాజకీయ విధానం కాదని వ్యాఖ్యానించారు. వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలు పక్కనపెట్టి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని సూచించారు.

-మున్సిపల్ ఎన్నికలపై ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపించాలిలి

పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలపైనా



మాజీ మంత్రి స్పందించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొంటూ, ఏడో వార్డులో 000744 సీరియల్ నంబర్‌కు సంబంధించిన ఓటరు అంశంపై వస్తున్న ఆరోపణలకు తగిన ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితా, బ్యాలెట్ పేపర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనవసరమైన అనుమానాలు సృష్టించవద్దని సూచించారు.

-వ్యక్తిగత దూషణలు వద్దు.. అభివృద్ధిపై చర్చకు రండి!లి

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉందని, అయితే ఆ హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. అసభ్య పదజాలం, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు స్వస్తి పలికి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి అంశాలపై చర్చించాలని అన్నారు. ఉత్తర కుమారుని ప్రగల్భాలు వలకడం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపించాలని వ్యాఖ్యానించారు. –పల్లె ఒక చరిత్ర.. పల్లె ఒక బ్రాండ్.. పల్లె అంటే అభివృద్ధి. ప్రజల కోసం పనిచేయడమే నా రాజకీయ లక్ష్యం. స్వార్థం కోసం కాదు.. ప్రజల సంక్షేమం కోసమే నా రాజకీయ ప్రయాణం. పుట్టపర్తి అభివృద్ధిపై బహిరంగ చర్చకు నేను ఎప్పుడూ సిద్ధం. ఎవరు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలే నిర్ణయిస్తారు"లి అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు.

సంపాదకీయం

స్త్రీగాత్రం, పురుష పాకం.. గరివిడి లక్ష్మి



బయ్ బయ్యో! బంగారు రమణమ్మ బాదం చెట్టు కాడ బోరింగు రమణమ్మ!..... ఈ పాటను 1984లో నా మిత్రుడు పాడుతుండగా విని 'బాగుందే' అనుకునేవాడిని. 1970 ప్రాంతంలోనే 'మందులోడా ఓరి మాయలోడా! మామ రారా గోపి చిన్నవాడా' అంటూ జనాలు పాడుకునేవారు. దానిని 'మందలోడా, ఓరి మాయలోడా' అని కూడా పాడడం విన్నాను. 'మందలోడ అయితేనేం, మందులోడ అయితేనేం.. బాణీ అదే! ఆ రోజుల్లో బుడబుక్కల పాట (జముకుల పాట, బోనెల పాట), నక్కజంగాల పాట, సన్యాసమ్మ పాట, సితార పట్టుకుని సాతాని వైష్ణవులు పాడే పాటలు, తత్వాలు, హరికథలు, బుర్రకథలు, తూర్పు భాగవతం ఇలా నేను పుట్టి పెరిగిన కళింగాంధ్ర పల్లె రేయింబవళ్లు కిలకిలారావాల తోటలా ఉండేది. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన నక్కల్లోళ్లు, ఈటీవాళ్లు, గారడీ వాళ్లు, గంగిరెద్దుల్లోళ్లు, గంటసాయిబులు, కొమ్మదాసరులు, కోయదొరలు, మందలోళ్లు, మల్లికార్జునులు తదితర జానపదులతో పల్లె కళకళలాడేది. వారికి వేసిన పిడికెడు బియ్యమే జానపద కళాప్రస్థానానికి ఇంధనం. గౌరీ పౌర్ణిమ వస్తే, గౌరీ కల్యాణ ఉత్సవాలలో భాగంగా పులి వేషాలు, పగటి వేషాలతో, రాత్రిపూట కళాప్రదర్శనలతో కళింగాంధ్ర గ్రామాలు ఆనందభరితంగా సాగిపోయేవి. ఇలాంటి సందడి మధ్యనే పుట్టిన రెడ్డి విజయలక్ష్మి (రెడ్డోలి బొట్టి?) తన పరిస్థితులు కల్పించిన కష్టజీవితాన్ని సహజాతమైన గానంతో మైమరపిస్తూ, లక్షలాది ప్రేక్షకులను ఉర్రూతలూగించడం ప్రారంభించింది. ఈ నేలలో అక్కడక్కడా ఖండఖండాలుగా పాడుకుంటున్న పాటల్ని సేకరించి, తన గానంతో వాటికి ప్రాణం పోసి, వేదికల మీద నాట్యం చేయించింది. సొంతంగా పాటలు రాసి, బాణీలు కట్టుకొని, పాడి జానపదులను ఆనందసంద్రంలో ఓలలాడించింది. పగలంతా చెమటోడ్చి శ్రమించిన కర్షకులు, రైతుకూలీలు ఈమె ప్రదర్శనకు ఈలలు, చప్పట్లు, వన్స్ మోర్లతో నీరాజనం పట్టేవారు. వజ్రాలను వెలికితీసి సానబెట్టగల నిపుణి గరివిడి లక్ష్మి. ఆమె సేకరించి సజీవంగా నిలిపిన జానపద గేయాల కంటే, ఇంకా మిగిలిపోయిన ఉలాల పాటలు, ఉయ్యాల పాటలు, దంపుడు పాటలు వేలాదిగా ఉన్నాయి. శ్రామిక జనం ఉన్నన్నాళ్లూ మా నేలలో పాటలు ప్రవహిస్తూనే ఉంటాయి. ఈ యమ్మి గొంతెత్తి పాడితే అప్పటికే పద్యనాటక రంగంలో బాలగంధర్వుడిగా బిరుదు పొంది, గానంలో శిఖరాయమానుడైన షణ్ముఖి ఆంజనేయరాజు పద్యాలాపన దిగదుడుపై పోయేది. ఇకపై 'పద్యానికి విరామం, పాటకు పట్టాభిషేకం' అంటూ రాజుగారు ఆమెను ఆశీర్వదించారంటేనే ఆమె గాత్ర స్థాయి ఎంతో ఊహించవచ్చు. 'స్త్రీగాత్రం, పురుష పాకం' అని పెద్దలు ఊరకనే చెప్పలేదు. గాత్రంతో పాటు వేదికపై ఈమె చేస్తున్న నాట్య చాలనం, ఆయా విద్యలలో 'మేమే ఉన్నతులం' అనుకుంటున్న కళాకారులకు కూడా అందని విద్య. 'నేనే తెల్లవార్లూ పాడి, ఆడేదాన్ని' అని ఆమె చెప్పుకోవటంలో స్వోత్కర్ష ఇసుమంతైనా లేదు. అప్పటి ఈమె బుర్రకథల వీడియోలే సాక్ష్యాలు. అందుచేతనే షావుకారు జానకిలా, రెడ్డి విజయలక్ష్మి 'గరివిడి లక్ష్మి' అయింది. కళింగాంధ్రులు పాటకు చెవి కోసుకునే రకం. డి.వి సుబ్బారావును కూడా అందుకే ఆరాధించేవారు. ఇలా ప్రారంభమైన ప్రవాహం కళింగాంధ్రను ముంచి, ఆంధ్ర అంతటా వ్యాపించి, బరంపురం వరకూ సాగింది. ఇంత ఉధృతంగా సాగుతున్న జానపదకళ మీద పండితుల పెదవి విరుపులు ఎదురుదాడి చేస్తూనే ఉండేవి. 'మకరధ్వజుని కొంప ఒక చెంప కనిపింప, చీరగట్టిన దయా చిగురుబోడి' అంటూ పద్యాలు చదువుకొని ఆనందించే, కళింగాంధ్ర పండితులూ, శిష్టులూ గరివిడి లక్ష్మివి బూతు పాటలనేవారు. బూతే ప్రకృతికి మూలమని తెలిసి కూడా! వామపక్షవాదులు, అభ్యుదయవాదులూ తక్కువేం తినలేదు. ఆమెకు వర్గ చైతన్యం లేదని వదిలేశారు. ఈమె చేయిపట్టి వర్గచైతన్యం కలిగించి ఉంటే ఆమె కథను ఇంకోలా రాసుకొనేవాళ్లం. వంగపండుకు ముందో వెనకో ఇంకా పాడుతూనే ఉండేది. నాజర్ బుర్రకథను సినిమాల్లో పెట్టినట్టే సందర్భానుసారంగా ఈమె బుర్రకథనూ పెట్టి ఉంటే ఆ సినిమా ఘనంగా ఆడేది, ఈమెకు మరింత కీర్తి దక్కేది. గద్దర్, వంగపండు, గోరటి ఇలా ఎంతోమంది తెలుగునాట పల్లెలో పుట్టి, చదువుకొని, పట్టణాలకు ఎదిగి పెద్ద పెద్ద స్థాయిలను, స్థానాలను అందుకున్నారు. వారికి, వారితో పాటు ఎంతోమంది కళాకారులకు ఎన్నెన్నో బిరుదులు, సన్మానాలు, అవార్డులు, పదవులు అందాయి. చదువులేని ఈ పల్లెటూరి పేదపిల్లకు, ఒంటరి మహిళకు ఎవరు ఇప్పిస్తారు అవార్డులన్నీ? అయినా మహానటి సావిత్రి తర్వాత అంతకుమించిన ఒక బయోపిక్ తాను జీవించి ఉండగానే చూడగలగడం గరివిడి లక్ష్మి పొందిన ఘనత. అందుకు కళింగాంధ్ర గర్విస్తోంది. పేరులోనే కళింగాంధ్ర సంస్కృతిని నింపుకున్నవాడు జమ్ము గౌరినాయుడు. ఇక్కడి సంస్కృతిలో అంతరించిపోతున్న పేరు. మట్టిలో పుట్టి పెరిగిన పేద కళాకారిణి జీవితాన్ని చలన చిత్ర రంగానికి ఎక్కించి, ఇక్కడి యాసను, మాండలికాన్ని చివరంటా కొనసాగించి, కళింగాంధ్ర తత్వాన్ని తెలుగునేలలో రెపరెపలాడించినవాడు. గరివిడి లక్ష్మి బుర్రకథకు అప్పటి యువత ఎలా ఉర్రూతలూగారో, అలాగే నేడు సినిమాహాల్లో యువతీ యువకులు ఉర్రూతలూగుతూ చేసే నృత్యహేల అద్భుత సందర్భం. కళాతపస్సులో ఆనందిస్తూ గడిపిందే గానీ, తనవాళ్లే తనను నమ్మించి గోతులు తీస్తారని గరివిడి లక్ష్మి కానుకోలేకపోయింది. సినిమాలో పాడిస్తానన్న మోసపు హామీలు ఆమెను కృంగదీశాయి. ఇన్ని ఇక్కట్లను భరించలేక తన జీవితాన్ని నివృత్తి మార్గంలో నడిపించి, చీకటిలోకి జారిపోయింది. జమ్ము గౌరినాయుడు ఈ రోజు కాగడా వెలిగించి ఆ వెలుగులో ఈమెను తెలుగునేలంతా తిప్పకపోతే రెడ్డి విజయలక్ష్మి చరిత్రలో కరిగిపోయేది. మట్టిలో మగ్గుతున్న మరింతమంది గరివిడి లక్ష్ములు వెలుగులోకి రావాల్సిన సమయం ఇది.

వాటాల్లో మోసాలు.. వారసుల జగడాలు



ఏపీలో వైఎస్ రాజశేఖర రెడ్డి పిల్లల మధ్య అయినా, తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ పిల్లల మధ్య అయినా వివాదాలు ఏర్పడటానికి అక్రమ సంపాదనే కారణంగా కనిపిస్తోంది. ఈ ఉదంతం రాజకీయ పార్టీలకు ఒక గుణపాఠం వంటిది. అధికారంలో ఉన్నప్పుడు అపరిమిత సంపద కోసం పరిగెత్తకూడదని సూచిస్తోంది. అక్రమంగా కానీ, సక్రమంగా కానీ సంపాదించుకొని ఉంటే వాటిని పిల్లలకు సమానంగా పంచేయండి. బినామీల పేరిట కొనుగోలు చేయవద్దు. వైఎస్ చేసిన తప్పు చేయకూడదని ఈ ఉదంతం చెబుతోంది. కేటీఆర్‌తో కవిత విభేదించడానికైనా, జగన్ రెడ్డితో షర్మిల విభేదించడానికైనా ఆస్తులతో పాటు అధికారంలో వాటా దక్కకపోవడమే ప్రధాన కారణం కాదని చెప్పగలరా? వైఎస్ మరణించి ఉండకపోతే ఆస్తుల పంపకాలు జరిపించి ఉండేవారేమో! ఇప్పుడు ఆయన లేరు కనుక కుటుంబ పెద్దగా జగన్ రెడ్డి కొంత ఉదారంగా వ్యవహరించి ఉంటే ప్రస్తుత వివాదాలు తలెత్తి ఉండేవి కావు. రాజశేఖర రెడ్డి సతీమణి విజయలక్ష్మి ప్రస్తుతం నిస్సహాయురాలు. ఆమె అనుభవిస్తున్న మానసిక క్షోభ పగ వారికి కూడా ఎదురవకూడదు. యలహంకలోని భవనాలు, భూమి తనకు ఎలా సమకూరాయో జగన్ రెడ్డి చెప్పగలరా? అడ్డదారుల్లో సంపాదించుకున్న వాటి కోసం మంకు పట్టుకుపోయి అల్లరిపాలయ్యేకంటే రక్తం పంచుకు పుట్టిన చెల్లి పట్ల ఉదారత్వం ప్రదర్శిస్తే బాగుండును అని జగన్ రెడ్డికి ఎవరు చెప్పాలి? బెంగళూరులో ప్రస్తుతం తాను నివాసం ఉంటున్న భవనంలోనే తన కుమార్తె వివాహం జరిపించాలని షర్మిల నిర్ణయించుకున్నారు. అయితే షర్మిల ఉంటున్న భవనానికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న జగన్ రెడ్డి భద్రతా కారణాలు చూపించి అక్కడ పెళ్లి చేయవద్దని చెల్లికి లేఖ రాశారు. దీంతో షర్మిల కుమార్తె వివాహ వేదిక మారింది. ఇది ఆ కుటుంబానికి చెందిన అంతర్గత వ్యవహారం మాత్రమే అయి ఉంటే మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదు. జగన్ రెడ్డి, షర్మిల కోసం యలహంకలో దాదాపు 20 ఎకరాలలో రెండు భవనాలను నిర్మించింది ఎవరు? ఇప్పుడు ఆ భవనాలకు యజమానురాలిగా రికార్డుల్లో ఉన్న సుగుణమ్మనే నిర్మించారా? వాటిని ఆమె స్వయంగా సంపాదించిన సొమ్ముతో నిర్మించారా? లేక రాజశేఖర రెడ్డి కుటుంబం అక్రమంగా సంపాదించిన సొమ్ముతో నిర్మించారా? అన్న ప్రశ్నలకు మాత్రం సమాధానాలు రావలసి ఉంది. స్థానిక సంస్థల ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు గీటురాయి కానేకావు. వివిధ కారణాల వల్ల స్థానిక ఫలితాలు అధికారంలో ఉన్న పార్టీలకు అనుకూలంగా వస్తాయి. సాధారణ ఎన్నికల గడువుకు రెండేళ్లలోపు జరిగే ఉప ఎన్నికలు, శాసన మండలి స్థానాలకు జరిగే ఎన్నికల ఫలితాల సరళే సాధారణ ఎన్నికల్లో ప్రతిబింబిస్తుంది. ఈ వాస్తవం అన్ని పార్టీలకూ తెలుసు. ఐదేళ్ల క్రితం తెలంగాణలో జరిగిన స్థానిక ఎన్నికల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 90పై చిలుకు సీట్లు గెలుచుకుంది. రెండేళ్లకు ఆ పార్టీ ఓడిపోయింది. ఏపీలోనూ ఇదే పరిస్థితి. ఇంతోటి దానికి స్థానిక ఎన్నికలకు పార్టీలెందుకు సిగపట్లకు దిగుతాయో తెలియదు. నిజానికి స్థానిక సంస్థలను గెలుచుకున్న అధికార పార్టీకి సాధారణ ఎన్నికల్లో అవే గుదిబండలుగా మారతాయి. తొంభై శాతం స్థానాలు గెలుచుకున్నామని జబ్బలు చరుచుకుని తాత్కాలికంగా పొంగిపోయి ఆ తర్వాత సాధారణ ఎన్నికల్లో చతికిలపడటం ఎందుకు? స్థానిక ఫలితాలు సహజంగానే అధికార పార్టీకి అనుకూలంగానే ఉంటాయి. కనుక ప్రతిపక్షం కూడా పంతాలకు పోయి ఇల్లూ ఒళ్లూ హూనం చేసుకోవడం ఎందుకు?

సర్దార్ స్మృతి.. సంకుచిత ప్రయత్నాలు

'స్వతంత్ర భారతదేశ వ్యవస్థ ఒక చట్టబద్ధతను, శక్తి సంపన్నతను సమకూర్చుకోవడానికి ప్రధానంగా ముగ్గురు వ్యక్తులు చేసిన కృషి కారణమనాలి. ఆ మహనీయులు గాంధీ, నెహ్రూ, పటేల్. ఈ సమున్నత గుర్తింపు నెహ్రూకు పూర్తిగా లభించింది. గాంధీకి భక్తి శ్రద్ధలతో జరిగింది. అయితే పటేల్‌ను ఎవరూ ఎక్కువగా పట్టించుకోలేదు'-- మహాత్ముని మనవడు రాజ్ మోహన్‌గాంధీ మూడున్నర దశాబ్దాల క్రితం రాసిన 'పటేల్: ఎ లైఫ్' అన్న పుస్తకం ఉపోద్ఘాతంలోని మాటలివి. నెహ్రూ మనవడు రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం నెహ్రూ శత జయంత్యుత్సవాలను అట్టహాసంగా, వైభవోపేతంగా నిర్వహించిన అనంతరం రాజ్ మోహన్ ఆ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజీవ్‌కు ముందు ఆయన తల్లి ఇందిరాగాంధీ దాదాపు పదహారేళ్ల పాటు అధికారంలో ఉన్నారు. ఆ కాలంలో ఆమె తన తండ్రి పండిట్ నెహ్రూ మరణానంతర ప్రతిష్ఠను పెంపొందించేందుకు విశేష కృషి చేశారు. ఈ పూర్వాపర సందర్భంలోనే రాజ్ మోహన్ రాసిన 'పటేల్: ఎ లైఫ్' తొలుత ప్రచురితమయింది. మూడున్నర దశాబ్దాల అనంతరం, రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయి ఉన్న నేపథ్యంలో ఆ పుస్తకం మరోసారి ప్రచురితమయింది. 2014లో నరేంద్ర మోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత పటేల్‌కు ఎనలేని ఘనతను చేకూర్చేందుకు, అదే సమయంలో నెహ్రూను అపఖ్యాతి పాలు చేసేందుకు సకల ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. రాజ్ మోహన్‌గాంధీ 'పటేల్'ను నేను తొలుత ఈ శతాబ్ది తొలినాళ్లలో చదివాను. ఇటీవల రెండోసారి చదివాను. రాజ్ మోహన్ ప్రశస్త పాండిత్య ప్రతిభకు 'పటేల్' ఒక దర్పణం. పటేల్, ఆయన కుమార్తె మణిబెన్ డైరీలు, పటేల్ సమకాలికులు, సహచరుల ప్రైవేట్ పేపర్స్, ప్రభుత్వ రికార్డులు, పాత దినపత్రికలు, పటేల్‌తో కలిసి పనిచేసిన వారితో నిర్వహించిన ఇంటర్వ్యూల ఆధారంగా రాజ్ మోహన్ ఈ గ్రంథాన్ని వెలువరించారు. పటేల్ బాల్యం, విద్యాభ్యాసంలో జాప్యం, కుటుంబ జీవనం, న్యాయవాదిగా కీర్తి కనకాలను సముపార్జించుకోవడం, స్వాతంత్ర్య సమరంలో పాత్ర, అన్నిటికంటే ముఖ్యంగా హోంమంత్రిగా అయిదు వందల సంస్థానాలను శాంతియుతంగా విలీనం చేసి సమైక్య భారత్‌ను సంస్థాపించడం మొదలైన విషయాలన్నిటినీ నిష్పాక్షిక పరిశీలనతో రాజ్ మోహన్ రాశారు. పటేల్ రైతు కుటుంబంలో జన్మించారు. సహచర స్వాతంత్ర్య సమరయోధులు అయిన గాంధీ, నెహ్రూ, బోస్ పుట్టి పెరిగిన కుటుంబాలకు పూర్తిగా భిన్నమైన గ్రామీణ కుటుంబం నుంచి వల్లభ్ భాయి ప్రభవించారు. 1920ల్లో బార్డోలి సత్యాగ్రహానికి నాయకత్వం వహించడంలో పటేల్ తన అసాధారణ పట్టును నిరూపించుకున్నారు. రైతులను అమితంగా ఆకట్టుకుని వారిని తన వైపు తిప్పుకున్నారు. మహాత్ముడిని పటేల్ తొలిసారి కలుసుకున్నప్పుడు ఇరువురూ తమ నలభైలలో ఉన్నారు. ఆ తొలినాటి సమావేశాల గురించి గాంధీ ఆ తరువాత ఇలా రాశారు: 'పటేల్ గురించి తెలుసుకోవడం ఎక్కువవుతున్న కొద్దీ, అతడి సహాయాన్ని తప్పక తీసుకోవాలనే సంకల్పం నాలో మరింత దృఢతరమవుతుండేది'. 'గాంధీతో పరిచయమయిన తరువాత కుటుంబం, వృత్తి, కీర్తి ప్రతిష్ఠల కంటే దేశ స్వాతంత్ర్య సాధనకే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించుకున్నానని' పటేల్ తదనంతర కాలంలో గుర్తుచేసుకున్నారు. పటేల్‌కు గాంధీలో ఒక ఋషి, ఒక యోధుడు, ఎటువంటి మినహాయింపులు లేకుండా విశ్వసించి, అనుసరించదగ్గ మార్గదర్శకుడు కనిపించారు. 1930ల్లో గాంధీ, పటేల్ ఒకే జైలులో వదహారు నెలల పాటు సహచర ఖైదీలుగా ఉన్నారు. ఆ సమయంలో గాంధీ పట్ల ప్రేమానురాగాలతో ఆయనకు పటేల్ సేవలు చేశారు. ఉదయం దంతధావనానికి వేపపుల్లను సిద్ధం చేయడం, నిమ్మరసం తీసి ఇవ్వడం, గాంధీ లేఖలు కొన్నిటికి నకళ్లు రాయడం మొదలైన పనులను పటేల్ శ్రద్ధతో నిర్వహించేవారు. మహాత్ముడు నిర్వహించిన సత్యాగ్రహ ఉద్యమాలు అన్నిటిలోను పటేల్ కీలకపాత్ర వహించారు. గాంధీ మార్గదర్శకత్వంలో కాంగ్రెస్‌ను మహా శక్తిమంతమైన



జాతీయ సంస్థగా రూపొందించడంలో పటేల్ పాత్ర అవిస్మరణీయమైనది. 1930ల్లో నెహ్రూ, పటేల్ కాంగ్రెస్ ప్రధాన నాయకులుగా ఆవిర్భవించారు. రాజకీయ వ్యూహాలకు సంబంధించిన అంశాలపై ఇరువురి మధ్య తరచూ విభేదాలు వ్యక్తమవుతుండేవి. అయితే తొట్టతొలుత స్వాతంత్ర్యాన్ని సాధించాలి, స్వాతంత్ర్య సాధనకు గాంధీ నాయకత్వం అనివార్యం అనే రెండు విషయాలపై నెహ్రూ, పటేల్ మధ్య సంపూర్ణ ఏకాభిప్రాయం ఉండేది. 'రాజకీయంగా మేము విభేదించిన అంశాల కంటే ఏకీభవించే అంశాలే ఎక్కువగా ఉండేవని' పటేల్‌తో సంబంధాల గురించి నెహ్రూ వ్యాఖ్యానించారు. ఒక దశాబ్దం తరువాత ఈ ఇద్దరూ తమ విభేదాలను పూర్తిగా పక్కన పెట్టారు. గాంధీ హత్య జరిగిన మూడు రోజుల అనంతరం పటేల్‌కు రాసిన ఒక లేఖలో నెహ్రూ తన హృదయాన్ని ఇలా విప్పారు: 'బాపూ మృతితో అంతా మారిపోయింది. మనం ఒక భిన్నమైన, మరింత కష్టదాయకమైన ప్రపంచాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది. మనం పాతికేళ్లకు పైగా పరస్పరం సన్నిహితంగా పనిచేస్తూ అనేక సమస్యలను కలిసి ఎదుర్కొన్నాం. ఈ కాలంలో మీ పట్ల నా అభిమానం, గౌరవం పెరిగాయని పూర్తి నిజాయితీతో చెబుతున్నాను'. నెహ్రూ సౌహార్ద పూర్వకమైన లేఖకు సర్దార్ అదే స్ఫూర్తితో ప్రతిస్పందించారు: 'మీ లేఖలో ప్రస్ఫుటమైన ప్రేమాభిమానాలు నన్ను గుండె లోతుల నుంచి కదిలించివేశాయి. మీరెంతో సద్భావనతో వెలిబుచ్చిన అభిప్రాయాలకు అదే రీతిన హృదయపూర్వకంగా నా స్పందనలను తెలియజేస్తున్నాను. దేశ ప్రయోజనాలకు మించినవేవీ లేవన్న ఆలోచన, మన మధ్య గల పరస్పర గౌరవాభిమానాలూ, మన దృక్పథాలలో వ్యక్తిగత ధోరణులలో గల వ్యత్యాసాలను అధిగమించి మనలనిద్దరినీ ఒకటిగా ఉంచాయి. నా విధ్యుక్త ధర్మాలను అదే స్ఫూర్తితో నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉన్నానని హామీ ఇస్తున్నాను'. ఈ మహోదాత్త రాజకీయ సహచరుల మధ్య నడిచిన ఉత్తరప్రత్యుత్తరాలలో హృదయాలను కదిలించివేసే వాటిలో ఇవి చాలా ప్రధానమైనవి. ఈ వరస్పర లేఖలు నెహ్రూ, సర్దార్‌పై శాశ్వత ప్రభావాన్ని చూపాయి. వారిరువురూ తమ మధ్య ఉన్న విభేదాలను పూర్తిగా విస్మరించి ముక్కలైన దేశాన్ని ఒక సమైక్య జాతిగా నిర్మించేందుకు కలిసికట్టుగా కృషి చేశారు. హోం మంత్రిగా, ప్రధానమంత్రిగా పటేల్, నెహ్రూలు కలిసికట్టుగా పనిచేస్తున్న కాలంలో నెహ్రూ సర్వోత్కృష్టత, ప్రజాదరణ గురించి సర్దార్‌కు బాగా తెలుసు అని రాజ్ మోహన్ వ్యాఖ్యానించారు. 1948లో నెహ్రూ 59వ పుట్టినరోజు సందర్భంగా పటేల్ ఇలా అన్నారు: 'పండిట్ నెహ్రూను మహాత్మాగాంధీ తన వారసునిగా ప్రకటించారు. గాంధీజీ అంచనాలు, నిర్ణయం సరైనవని మనకు ఆయన మరణం తర్వాత తెలియవచ్చింది'. సర్దార్ పటేల్ 151వ జయంతి రోజున ప్రచురితమయ్యే ఈ కాలమ్‌ను రాజ్ మోహన్‌గాంధీ 1991లో తన 'పటేల్: ఎ లైఫ్' తొలిముద్రణకు రాసిన ఉపోద్ఘాతం నుంచి ఉటంకింపుతో ప్రారంభించాను. అదే పుస్తకానికి 2026లో ఆయన రాసిన ముందుమాట నుంచి ఉటంకింపులతో దీనిని ముగిస్తాను. రాజ్ మోహన్‌గాంధీ ఇలా రాశారు: 'రాజకీయ ప్రయోజనాల కోసం సర్దార్ స్మృతిని దుర్వినియోగం చేయడానికి జరుగుతోన్న ప్రయత్నాలను ఏమని భావించాలి? హిందూ ఆధిపత్య, ముస్లింల అణచివేత రాజకీయాలకు సర్దార్‌ను ఉపయోగించుకుంటున్న సంకుచిత ప్రయత్నాలు మనస్తాపం కలిగిస్తున్నాయి'. రాజ్ మోహన్ ఇంకా ఇలా రాశారు: 'మన దేశం ఇంటా బయటా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత సందర్భంలో నెహ్రూ, పటేల్ మధ్య ఉన్న, లేని విభేదాలను అతిశయించి చూపడం జాతి శ్రేయస్సుకు దోహదం చేయదు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే అది ఉపయోగపడుతుంది. దేశ సమస్యలను పరిష్కరించడంలో నెహ్రూ, పటేల్ మధ్య సంవాదాలు జరుగుతుండేవి. ఇరువురి మధ్య విభేదాలు తీవ్రస్థాయిలోనే వ్యక్తమవుతుండేవి. ఇది సహజమే. ఎందుకంటే ఆ ఇరువురి నేపథ్యాలు, ప్రారంభ ప్రయాణాలు, దృక్పథాలు భిన్నమైనవి, తమ మధ్య ఉన్న విభేదాల పట్ల ఇరువురూ వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ స్పష్టంగా ఉండేవారు. ఆ విభేదాలను బహిరంగంగా ఒప్పుకున్న సందర్భాలూ ఉన్నాయి. దేశ శ్రేయస్సును విస్మరించని విభేదాలవి. కనుకనే అవి అర్థవంతమైనవి. వాటిలో ఒక నాటకీయత ఉండేది. ఇరువురి మధ్య ఏ అంశం విషయంలోనైనా నెలకొన్న వివాదం అంతిమంగా ఐక్యతతోనే ముగిసేది. నా పుస్తకం ఆ సత్యాన్నే స్పష్టం చేసింది'. పటేల్-- నెహ్రూ ద్వయానికి మార్గదర్శకత్వం వహించడంలో మహాత్ముని పాత్రను ప్రస్తావిస్తూ రాజ్ మోహన్‌గాంధీ ఇలా వ్యాఖ్యానించారు: 'గాంధీ--పటేల్-- నెహ్రూ త్రయం అసాధారణ స్వభావాన్ని పాఠకులు గుర్తిస్తారని, అలాగే ఎంతటి సంక్షోభం ఎదురైనప్పటికీ, అంతిమంగా ఆ ముగ్గురూ కలిసికట్టుగా ముందుకు సాగడానికి చూపిన సామర్థ్యం, సుముఖత భారతదేశానికి చేకూరిన ఆశీర్వాదాలుగా గుర్తిస్తారని ఆశిస్తున్నాను'.

బిజినెస్

పండగ బోనస్ వచ్చిందా? తొందరపడి ఖర్చు చేయకుండా ఈ 5 పనులు పూర్తి చేయండి!

-బోనస్‌తో అధిక వడ్డీ అప్పులు తీర్చుకుంటే మేలు
-3 నుంచి 6 నెలల ఖర్చులకు అత్యవసర నిధి ఏర్పాటు చేసుకునే వీలు
-దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు పెట్టొచ్చు
-భవిష్యత్తు అవసరాలకు కొంత మొత్తం పాదువు చేయాలంటున్న నిపుణులు
-ఆర్థిక పరిస్థితిని బట్టి బోనస్ వినియోగంపై నిర్ణయం తీసుకుంటే మేలు



దీపావళి పండగ సందర్భంగా చేతికి అందిన బోనస్‌తో కొత్త వస్తువులు కొనాలనిపించడం సహజం. కొత్త ఫోన్, దుస్తులు, ఇంటి అవసరాల కోసం ఆ డబ్బును ఖర్చు చేయాలని చాలామంది భావిస్తారు. అయితే వచ్చిన మొత్తాన్ని పూర్తిగా ఖర్చు చేసేస్తే భవిష్యత్తు అవసరాలకు ఇబ్బంది ఎదురుకావచ్చు. కాస్త ప్రణాళికతో వ్యవహరిస్తే ఈ అదనపు ఆదాయాన్ని ఆర్థిక భద్రతకు ఉపయోగించుకోవచ్చు. న్యూస్ 18 కథనం ప్రకారం బోనస్‌ను సద్వినియోగం చేసుకోవడానికి ఐదు మార్గాలు ఉన్నాయి.

1. అప్పులు తీర్చేయండి

క్రెడిట్ కార్డు బకాయిలు, అధిక వడ్డీతో తీసుకున్న వ్యక్తిగత రుణాలు ఉంటే ముందుగా వాటిని తగ్గించుకునేందుకు బోనస్‌లో కొంత మొత్తం కేటాయించండి. దీనివల్ల భవిష్యత్తులో చెల్లించాల్సిన వడ్డీ భారం తగ్గుతుంది.

2. అత్యవసర నిధిని పెంచుకోండి

ఉద్యోగం కోల్పోవడం, అనుకోని వైద్య ఖర్చులు, ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురుకావచ్చు. కనీసం మూడు నుంచి ఆరు నెలల కుటుంబ ఖర్చులకు సరిపడా మొత్తాన్ని అత్యవసర నిధిగా ఉంచుకోవాలి. బోనస్‌తో ఈ నిధిని ప్రారంభించవచ్చు లేదా ఇప్పటికే ఉన్న మొత్తాన్ని పెంచుకోవచ్చు.

3. పెట్టుబడులపై దృష్టి పెట్టండి

దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాల కోసం బోనస్‌లో కొంత మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్లు, ఈక్విటీలు వంటి పెట్టుబడి సాధనాల్లో పెట్టవచ్చు. అయితే వీటిలో మార్కెట్ రిస్క్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. పెట్టుబడి పెట్టే ముందు లక్ష్యాలు, రిస్క్ సామర్థ్యాన్ని అంచనా వేయాలి.

4. భవిష్యత్తు అవసరాలకు పాదుపు

త్వరలో ఇల్లు కొనడం, పిల్లల చదువులు, ఇతర ముఖ్యమైన ఖర్చులు ఉంటే అందుకు కొంత మొత్తాన్ని కేటాయించండి. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి సాధనాలను పరిశీలించవచ్చు. డబ్బు ఎప్పుడు అవసరమవుతుందో బట్టి సరైన పొదుపు మార్గాన్ని ఎంచుకోవాలి.

5. పండగ ఖర్చులకూ పరిమితి పెట్టండి

బోనస్ వచ్చిందని ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేయకూడదు. పండగ కొనుగోళ్లు, బహుమతులు, వ్యక్తిగత అవసరాల కోసం ముందుగానే కొంత మొత్తం నిర్ణయించుకోవాలి. మిగిలిన డబ్బును పొదుపు, అప్పుల చెల్లింపు, పెట్టుబడులకు మళ్లించాలి.

కేంద్ర ఖజానాకు కాసుల వర్షం.. 23 శాతం పెరిగిన జీఎస్టీ వసూళ్లు

-అక్టోబర్‌లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.2.31 లక్షల కోట్లు
-గతేడాదితో పోలిస్తే వసూళ్లలో 22.9 శాతం వృద్ధి
-రిఫండ్ల తర్వాత నికర ఆదాయం రూ.2.03 లక్షల కోట్లు
-దేశీయ జీఎస్టీ వసూళ్లు రూ.1.59 లక్షల కోట్లకు చేరిక
-బిగుమతులపై పన్ను ఆదాయం 42.2 శాతం పెరుగుదల



దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు భారీగా పెరిగాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే అక్టోబర్‌లో 22.9 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం వసూళ్లు రూ.2.31 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడంతో పాటు దిగుమతులపై పన్ను ఆదాయం పెరగడం ఇందుకు దోహదం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. గతేడాది అక్టోబర్‌లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.1.88 లక్షల కోట్లు కాగా, ఈ ఏడాది రూ.2.31 లక్షల కోట్లకు చేరాయి. రిఫండ్లు మినహాయించగా నికర ఆదాయం 25.6 శాతం పెరిగి రూ.2.03 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే నెలలో ఇది రూ.1.61 లక్షల కోట్లుగా ఉంది. దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ ఆదాయం 15.8 శాతం పెరిగి రూ.1.59 లక్షల కోట్లకు చేరింది. దిగుమతులపై పన్ను వసూళ్లు మాత్రం 42.2 శాతం దూసుకెళ్లి రూ.72,246 కోట్లకు చేరాయి. గతేడాది అక్టోబర్‌లో దిగుమతులపై ఐజీఎస్టీ వసూళ్లు రూ.50,796 కోట్లుగా ఉన్నాయి.

-ఏడు నెలల్లో రూ.14.77 లక్షల కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు స్థూల జీఎస్టీ వసూళ్లు 13.2 శాతం పెరిగి రూ.14.77 లక్షల కోట్లకు చేరాయి. గతేడాది ఇదే కాలంలో ఇవి రూ.13.05 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లు సైతం 12.6 శాతం వృద్ధితో రూ.12.69 లక్షల కోట్లకు చేరాయి. అక్టోబర్‌లో పన్ను రిఫండ్లు 6.5 శాతం పెరిగి రూ.27,934 కోట్లకు చేరాయి. దేశీయ రిఫండ్లు రూ.14,007 కోట్లు కాగా, ఎగుమతులకు సంబంధించిన రిఫండ్లు రూ.13,927 కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్-అక్టోబర్ మధ్య మొత్తం రిఫండ్లు 16.9 శాతం పెరిగి రూ.2.08 లక్షల కోట్లకు చేరాయి.

పసిడి ప్రియులకు ముందే దీపావళి.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

-ధనత్రయోదశి ముందు భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు
-హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.3,380 వరకు తగ్గుదల
-కిలో వెండి ధర ఏకంగా రూ.8,000 పడిపోయి రూ.2 లక్షలకు చేరిక
-అంతర్జాతీయ పరిణామాలు, వడ్డీ రేట్ల భయాలే పతనానికి కారణం
-పండగ కొనుగోళ్లకు ఇది మంచి అవకాశమని విశ్లేషకుల అంచనా



పండగ సీజన్ ముంగిట పసిడి కొనుగోలుదారులకు ఊహించని శుభవార్త ఇది. ధనత్రయోదశి, దీపావళి సమీపిస్తున్న వేళ బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న బలహీన ట్రెండ్‌కు అనుగుణంగా దేశీయ మార్కెట్లలోనూ శనివారం ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. దీంతో పండగ కొనుగోళ్లకు సిద్ధమవుతున్న వారికి ఇది గొప్ప ఊరటనిచ్చే అంశంగా మారింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శనివారం ధరల పతనం తీవ్రంగా కనిపించింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.3,380 తగ్గి రూ.1,38,880కి చేరింది. అలాగే, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.3,100 క్షీణించి రూ.1,27,300 వద్ద స్థిరపడింది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. కిలో వెండి ధర రూ.8,000 వరకు పతనమై రూ.2 లక్షల మార్కుకు దిగివచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.3,200 తగ్గి సుమారు రూ.1.42 లక్షల స్థాయికి చేరినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఇక వెండి ధర కిలోపై రూ.4,200 తగ్గి రూ.1.86 లక్షల నుంచి రూ.1.90 లక్షల మధ్యకు పడిపోయింది. ఇది దాదాపు 11 నెలల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. పతనానికి కారణాలివే.. ఈ భారీ తగ్గుదలకు పలు జాతీయ, అంతర్జాతీయ కారణాలు దోహదం చేశాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్ల ఎగువన ట్రేడ్ అవుతున్నాయి. దీనికి తోడు ద్రవ్యోల్బణ భయాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను ఇప్పట్లో తగ్గించకపోవచ్చన్న అంచనాలు బలపడ్డాయి. మరోవైపు, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) బూమ్ ముగిసిందనే ఆందోళనలతో టెక్నాలజీ షేర్లు పతనం కావడంతో, ఇన్వెస్టర్లు నష్టాల భర్తీ కోసం బంగారం, వెండిలో తమ పెట్టుబడులను అమ్మి నగదుగా మార్చుకుంటున్నారు. చైనా, భారత్‌లో డిమాండ్ మందగించడం కూడా ధరలపై ప్రభావం చూపింది. కొనుగోలుదారులకు మంచి అవకాశం ధరలు మరింత తగ్గుతాయేమోనని కొంతమంది కొనుగోలుదారులు వేచిచూస్తున్నారని ఆభరణాల వ్యాపారులు చెబుతున్నారు. అయితే, నవంబర్ 6న ధనత్రయోదశి ఉన్న నేపథ్యంలో పండగ కొనుగోళ్లు ఊపందుకుంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అక్టోబర్ 31 నాటి భారీ పతనం తర్వాత ఆదివారం మార్కెట్ కొంత స్థిరంగా కనబడుతోంది. కొనుగోలుదారులు స్థానిక నగల దుకాణాల్లో తాజా ధరలు, మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి వివరాలు తెలుసుకుని నిర్ణయం తీసుకోవడం మంచిది. నగరాలు, జ్యువెలర్లను బట్టి ధరల్లో స్వల్ప తేడాలు ఉండే అవకాశం ఉంది.

ఇషాన్ కిషన్ అరుదైన ఘనత.. సూర్యకుమార్ రికార్డు తెరమరుగు!



-ఒకే ఏడాది అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత ఆటగాడిగా ఇషాన్
-2026లో ఇప్పటివరకు 37 ఇన్నింగ్స్‌లో 1,220 పరుగులు
-సూర్యకుమార్ 1,164 పరుగుల రికార్డు అధిగమించిన ఇషాన్
-ప్రపంచవ్యాప్తంగా ఒకే ఏడాది అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో నాలుగో స్థానం
-అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల పరుగుల మైలురాయి పూర్తి
-1,345 బంతుల్లో 2 వేల పరుగులు చేసిన మూడో వేగవంతమైన భారత ఆటగాడు

టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో ఈ ఘనత అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 32 బంతుల్లో 61 పరుగులు చేసి జట్టు స్కోరు పెరగడంలో కీలక పాత్ర పోషించాడు.

-సూర్యకుమార్ రికార్డు బద్దలు

2022లో టీమిండియా మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 31 ఇన్నింగ్స్‌ల్లో 1,164 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఇదే భారత రికార్డుగా ఉంది. ఇషాన్ ఈ ఏడాది 37 ఇన్నింగ్స్‌ల్లో 1,220 పరుగులు చేసి ఆ రికార్డును అధిగమించాడు. ఐదో టీ20కి ముందు అతడి ఖాతాలో 1,159 పరుగులు ఉన్నాయి. సూర్య రికార్డును అధిగమించడానికి మరో ఆరు పరుగులు అవసరం కాగా.. ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఆ మైలురాయిని చేరుకున్నాడు.

-ప్రపంచ జాబితాలో నాలుగో స్థానం

ఒక క్యాలెండర్ ఏడాదిలో టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ ప్రస్తుతం నాలుగో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రియా ఆటగాడు కరణ్‌బీర్ సింగ్ 1,488 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. పాకిస్తాన్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ 1,326 పరుగులతో రెండో స్థానంలో, బ్రెయిన్ ఆటగాడు ఫయాజ్ అహ్మద్ 1,251 పరుగులతో మూడో స్థానంలో ఉన్నారు. టెస్టు హోదా కలిగిన దేశాల ఆటగాళ్లలో ఇషాన్ రెండో స్థానంలో నిలిచాడు.

-2 వేల పరుగుల మైలురాయి

ఇదే మ్యాచ్‌లో ఇషాన్ అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల పరుగుల మైలురాయిని కూడా అందుకున్నాడు. బంతుల పరంగా ఈ ఘనత సాధించిన మూడో వేగవంతమైన భారత ఆటగాడిగా నిలిచాడు. ఇషాన్ 1,345 బంతుల్లో ఈ పరుగులు పూర్తి చేశాడు. అభిషేక్ శర్మ 1,024 బంతుల్లో, సూర్యకుమార్ యాదవ్ 1,164 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నారు.

-గాయాన్ని అధిగమించి మెరుపులు

ఈ సిరీస్‌లో ఇషాన్‌కు ఆరంభం ఆశించిన స్థాయిలో లేదు. ఆడిన తొలి మ్యాచ్‌లో ఒక పరుగు, నాలుగో టీ20లో సున్నాకే వెనుదిరిగాడు. కుడి తొడ కండరాల గాయంతో మధ్యలో రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చివరి మ్యాచ్‌లో అర్ధశతకంతో మెరిసి రెండు కీలక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.

స్పోర్ట్స్

ఆ విషయాల్లో మేం ఇంకా మెరుగ్గా ఉండాల్సింది.. న్యూజిలాండ్‌తో ఓటమిపై శ్రేయస్

-ఐదో టీ20లో ఓటమికి బౌలింగ్, ఫీల్డింగ్ లోపాలే కారణమన్న శ్రేయస్
-ఇషాన్, శ్రేయస్ అర్ధశతకాలతో భారత్ 191/8 స్కోరు
-వరుస ఓవర్లలో వికెట్లు కోల్పోవడంతో తగ్గిన ఇన్నింగ్స్ జోరు
-సీఫర్ట్, ఫిలిప్స్ క్యాచ్‌లను వదిలేయడాన్ని ప్రస్తావించిన కెప్టెన్
-ఫీల్డింగ్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని శ్రేయస్ సూచన



బ్యాటింగ్‌లో కోల్పోయిన ఊపు, బౌలింగ్, ఫీల్డింగ్‌లో పేలవ ప్రదర్శనే న్యూజిలాండ్‌తో ఐదో టీ20లో ఓటమికి కారణమని భారత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అభిప్రాయపడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్‌తో కలిసి మంచి భాగస్వామ్యం నెలకొల్పినా.. వరుస ఓవర్లలో వికెట్లు కోల్పోవడంతో ఆశించిన స్కోరు సాధించలేకపోయామని చెప్పాడు. బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చాల్సిందని అంగీకరించాడు. ఆదివారం సెడ్డన్ పార్క్‌లో జరిగిన ఐదో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 191/8 వరుగులు చేసింది. ఇషాన్ కిషన్ (61), శ్రేయస్ అయ్యర్ (50) అర్ధశతకాలతో రాణించారు. అయితే వీరిద్దరూ 11, 12వ ఓవర్లలో వరుసగా ఔటవడంతో భారత్ ఇన్నింగ్స్ జోరు తగ్గింది. కొత్తగా క్రీజులోకి వచ్చిన బ్యాటర్లపై ఒత్తిడి పెరిగిందని శ్రేయస్ తెలిపాడు. సందర్భాల్లో వేగంగా దూసుకొచ్చిందని చెప్పాడు. హార్డ్ లెంగ్త్ బంతులను ఎదుర్కోవడం సవాలుగా మారిందన్నాడు. తాను, తిలక్ వర్మ కూడా ఇలాంటి బంతులకే ఔటయ్యామని గుర్తుచేశాడు. ఈ పరిస్థితుల్లో 194 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడం ఫర్వాలేదనిపించిందని పేర్కొన్నాడు. అయితే బౌలింగ్, ఫీల్డింగ్‌లో జట్టు ఇంకా మెరుగ్గా ఆడాల్సిందని శ్రేయస్ అన్నాడు. ఛేజింగ్‌లో టిమ్ సీఫర్ట్ 13 పరుగుల వద్ద ఉన్నప్పుడే నమన్ ధీర్ క్యాచ్ వదిలేశాడు. తర్వాత గ్లెన్ ఫిలిప్స్ ఇచ్చిన కఠినమైన క్యాచ్‌ను సంజు శాంసన్ అందుకోలేకపోయాడు. ఈ తప్పిదాలపై జట్టు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. ముఖ్యంగా ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించాడు. న్యూజిలాండ్ పర్యటన మంచి అనుభవాన్నిచ్చిందని శ్రేయస్ చెప్పాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లోనే భారత్ సిరీస్‌ను కైవసం చేసుకోవడంతో చివరి రెండు మ్యాచ్‌ల్లో ప్రయోగాలు చేసేందుకు అవకాశం లభించిందన్నాడు. ఐదో మ్యాచ్‌లో తమను తాము పరీక్షించుకునే మంచి అవకాశం వచ్చినా.. దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయామని అంగీకరించాడు. భారత్ నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ 18 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. టిమ్ సీఫర్ట్ 93 చేయగా, గ్లెన్ ఫిలిప్స్ అజేయంగా 65 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. చివరి మ్యాచ్‌లో ఓటమితో భారత్ నిరాశపరిచినా.. ఐదు టీ20ల సిరీస్‌ను 3-2తో సొంతం చేసుకుంది.





‘నగీనా’గా మారిన జాన్వీ.. తల్లి శ్రీదేవికి ఐకానిక్ నివాళి!

హాలోవీన్ సందర్భంగా తల్లి శ్రీదేవిని గుర్తుచేసుకున్న జాన్వీ కపూర్ 1986 నాటి ‘నగీనా’ సినిమాలోని ఐకానిక్ లుక్‌లో దర్శనం సినిమా పోస్టర్‌ను రీక్రియేట్ చేసిన జాన్వీ జాన్వీ లుక్‌పై ప్రశంసలు కురిపించిన కరీనా, కరిష్మా కపూర్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని మరోసారి గుర్తుచేసుకున్నారు. హాలోవీన్ సెలబ్రేషన్ ను పురస్కరించుకుని, శ్రీదేవి కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిన ‘నగీనా’ (1986) సినిమాలోని ఆమె ఐకానిక్ లుక్‌ను రీక్రియేట్ చేశారు. అచ్చం తన తల్లిని పోలినట్టుగా సిద్ధమై, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో వంచుకోగా, అవి ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, హాలోవీన్ కోసం జాన్వీ కపూర్ ‘నాగిన’ చిత్రంలోని శ్రీదేవి పాత్రను ఎంచుకున్నారు. గులాబీ రంగు కాస్ట్యూమ్, దానికి సరిపోయే ఆభరణాలు, ప్రత్యేకమైన మేకప్, హెయిర్‌స్టైల్‌తో అప్పటి శ్రీదేవిని గుర్తుకుతెచ్చారు. కేవలం గెటప్‌తోనే సరిపెట్టకుండా, ‘నగీనా’ సినిమా పోస్టర్‌ను, కొన్ని నాటకీయ దృశ్యాలను కూడా రీక్రియేట్ చేసి అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ జాన్వీ ఓ భావోద్వేగ క్యాప్షన్ జోడించారు. “అందరికీ హ్యాపీ హాలోవీన్. నినీ చరిత్రలోని అత్యంత ఐకానిక్ క్షణాలలో ఒకదాన్ని రీక్రియేట్ చేయాల్సి వచ్చింది. హాలోవీన్ అంటే మనకు ఇష్టమైన పాత్రలు, పాప్ కల్చర్ మూమెంట్స్‌గా మారడం. కొన్నిసార్లు అవి భయపెట్టొచ్చు, కొన్నిసార్లు ఫన్నీగా ఉండొచ్చు, మరికొన్నిసార్లు అది ఒక నివాళి. అమ్మ (శ్రీదేవి), రిషి అంకుల్, అమ్రిష్ సర్‌ల కంటే ఐకానిక్ ఎవరుంటారు!!” అని ఆమె పేర్కొన్నారు. జాన్వీ పోస్ట్‌పై బాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నటి కరీనా కపూర్ “టూ టూ గుడ్” అని కామెంట్ చేయగా, ఆమె సోదరి కరిష్మా కపూర్ హార్ట్ ఎమోజీలతో తన ప్రేమను వ్యక్తం చేశారు. భారతీయ సినిమా తొలి మహిళా సూపర్‌స్టార్‌గా కీర్తి పొందిన శ్రీదేవి, ‘సద్మా’, ‘మిస్టర్ ఇండియా’, ‘చాందిని’, ‘లమ్హే’ వంటి ఎన్నో మరువురాని చిత్రాలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆమె నటించిన ‘నగీనా’ చిత్రం అప్పట్లో ఓ సంచలనం సృష్టించింది. ఇప్పుడు అదే పాత్రలో జాన్వీ కనిపించడంతో అభిమానులు శ్రీదేవిని గుర్తుచేసుకుంటున్నారు.

నేటితో 53 ఏళ్లు.. ఐశ్వర్యారాయ్ డైట్ సీక్రెట్ ఇదే..!

ఐశ్వర్యారాయ్ ఆహారంలో ఇంటి భోజనానికే ప్రాధాన్యం ఉదయం ఓట్స్, బ్రౌన్ బ్రెడ్ వంటి అల్పాహారం మధ్యాహ్నం పప్పు, చపాతీ, కూరగాయలు రాత్రి తేలికపాటి భోజనం తీసుకుంటారని కథనాలు తాజా పండ్లు, నట్స్ స్నాక్స్‌గా తీసుకుంటారని సమాచారం బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ అందం, ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న ఆమెకు నేటితో 53 ఏళ్లు. తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆమె ఖరీదైన డైట్ ప్లాన్లు అనుసరిస్తారని చాలామంది అనుకుంటారు. కానీ ఆమె ఆహారపు అలవాట్లు మాత్రం చాలా సాదాసీదాగా ఉంటాయి. ఎన్డీటీవీ కథనం ప్రకారం, ఇంట్లో వండిన సాధారణ భోజనానికే ప్రాధాన్యం ఇస్తుంది. పప్పు, అన్నం, కూరగాయల వంటి సంప్రదాయ ఆహారమే తనకు ఇష్టమని గతంలో పలు ఇటర్వ్యూల్లో వెల్లడించింది.

-ఉదయం ఇలా మొదలు

ఐశ్వర్య ఉదయం నిద్రలేవగానే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలుపుకొని తాగుతుంది. అల్పాహారాన్ని మాత్రం స్కిప్ చేయదు. బ్రౌన్ బ్రెడ్ టోస్ట్, ఓట్స్ వంటి పీచు పదార్థాలు, ప్రొటీన్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటుందట.

-మధ్యాహ్నం ఇంటి భోజనమే

లంచ్‌లో పప్పు, చపాతీ, ఉడికించిన కూరగాయలకు ప్రాధాన్యం ఇస్తుంది. అన్నం, పప్పు, కూరలతో కూడిన సాధారణ భారతీయ భోజనం తనకు ఎంతో ఇష్టమని ఆమె గతంలో పేర్కొంది. ప్రత్యేకమైన ఆహార నియమాల కంటే సమతుల్యమైన ఇంటి భోజనానికే ప్రాధాన్యం ఇస్తుంది.


-రాత్రి తేలికపాటి ఆహారం

రాత్రిపూట తక్కువ పరిమాణంలో ఆహారం తీసుకుంటుంది. బ్రౌన్ రైస్, గ్రిల్డ్ ఫిష్, ఉడికించిన కూరగాయలు వంటి పదార్థాలు ఆమె డిన్నర్‌లో ఉంటాయని సమాచారం. రోజంతా ఒకేసారి ఎక్కువగా తినకుండా చిన్న చిన్న పరిమాణాల్లో ఆహారం తీసుకోవడం కూడా ఆమెకు అలవాటు.

-జంక్ ఫుడ్‌కు దూరం

నూనెలో వేయించిన పదార్థాలు, జంక్ ఫుడ్ కంటే తాజా పండ్లు, కూరగాయలు, నట్స్‌కు ప్రాధాన్యం ఇస్తుంది. రోజంతా తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకుంటుంది. యోగా, నడక వంటి శారీరక వ్యాయామాలకూ ప్రాధాన్యం ఇస్తుంది.





రాప్తాడు ఘటనతో ‘సినిమా’పై చర్చ.. ఆర్జీవీ ఏమన్నాడంటే!

హింసకు సినిమాలే కారణం కాదన్న ఆర్జీవీ అలా చేస్తే కిడ్నాప్‌లకు రామాయణాన్ని నిందించినట్లు అవుతుందని వ్యాఖ్య రాప్తాడు పాఠశాలలో రంపంతో బాలికపై దాడి నేపథ్యంలో మొదలైన చర్చ బాధితురాలిని కాపాడే క్రమంలో మరో విద్యార్థినికి గాయాలు ‘యానిమల్’లో సినిమాలో స్కూల్‌లో హింస సన్నివేశంపై సోషల్ మీడియాలో విమర్శలు సినిమాల్లో హింసాత్మక సన్నివేశాలు యువతపై ప్రభావం చూపుతున్నాయన్న చర్చపై దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ స్పందించాడు. సినిమాల్లో హింసను చూపించడం వల్ల సమాజంలో నేరాలు పెరుగుతున్నాయని విమర్శించడం సరికాదన్నాడు. సినిమాలపై వస్తున్న విమర్శలు సరైన దిశలో లేవని అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాడు. “కిడ్నాప్‌లు పెరుగుతున్నాయని రామాయణాన్ని నిందించడం ఎంత తప్పో.. హింస పెరుగుతోందని సినిమాలను నిందించడం కూడా అంతే తప్పు” అని వ్యాఖ్యానించాడు. అనంతపురం జిల్లా రాప్తాడులోని ఓ పాఠశాలలో నిన్న జరిగిన రంపం దాడి నేపథ్యంలో ఈ చర్చ మొదలైంది. 21 ఏళ్ల యువకుడు పదో తరగతి గదిలోకి వెళ్లి 15 ఏళ్ల బాలికపై ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినికి కూడా గాయాలయ్యాయి. ప్రాథమిక పోలీసు విచారణ ప్రకారం.. నిందితుడు బాధితురాలికి బంధువని, ఆమెను కొంతకాలంగా వేధిస్తున్నాడని తెలుస్తోంది. బాధితురాలు బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్ నటించిన ‘యానిమల్’ సినిమాలోని ఓ సన్నివేశంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. ఆ సన్నివేశంలో రణ్‌బీర్ ఏకే-47 తుపాకీతో పాఠశాల తరగతి గదిలోకి ప్రవేశిస్తాడు. సినిమాలు హింసను గొప్పగా చూపిస్తున్నాయని పలువురు విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. హింసను పురుషత్వానికి చిహ్నంగా చూపించడం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సందీప్ రెడ్డి వంగాకు ఆర్జీవీ గతంలోనూ మద్దతుగా నిలిచాడు. ఆయన సినిమాల శైలిని పలుమార్లు ప్రశంసించాడు.

‘ఆర్‌సీ17’ పూజా కార్యక్రమం..

స్పెషల్ అట్రాక్షన్‌గా మెగాస్టార్ చిరంజీవి



రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో ‘ఆర్‌సీ17’ ప్రారంభం హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన పూజా కార్యక్రమాలు ముఖ్య అతిథిగా హాజరై క్లాప్ కొట్టిన మెగాస్టార్ చిరంజీవి ‘రంగస్థలం’ తర్వాత మళ్లీ కలిసిన విజయవంతమైన జోడీ త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వెల్లడి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. ‘ఆర్‌సీ17’ అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాన్ని నేడు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. బ్లాక్‌బస్టర్ హిట్ ‘రంగస్థలం’ తర్వాత రామ్ చరణ్, సుకుమార్ కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ లాంచింగ్ ఈవెంట్‌కు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు. ‘రంగస్థలం’ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ఈ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





-ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాలలో ఓటు వేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

-మంత్రి సత్యకుమార్ తో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించిన దగ్గుపాటి

-2021లో లాగా ఎన్నికల్లో ఎక్కడా దౌర్జన్యాలు లేవన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 01 :

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగరంలోని 43వ డివిజన్ పరిధిలో ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాల రెండవ పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి శ్రీలక్ష్మి, కుమార్తె ఆశ్రిత ఓటు వేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కూడా సదరు పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని ఓటింగ్ సరళిని స్వయంగా పరిశీలించారు. తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వలు డివిజన్లలో ముమ్మరంగా వర్యటించారు. వలు ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, ఓటింగ్ జరుగుతున్న తీరును, ఓటర్లకు కల్పించిన సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ గత 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో నాటి పాలకుల హయాంలో నగరంలో ఎంతో దౌర్జన్యపూరితంగా, భయానకంగా మరియు అప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. నాడు ప్రజలను, విపక్షాలను భయభ్రాంతులకు గురిచేసి దాదాపు 85 శాతం స్థానాలను దౌర్జన్యంగా ఏకగ్రీవం చేసుకున్నారని మండిపడ్డారు. కానీ, తమ కూటమి ప్రభుత్వంలో అలాంటి దౌర్జన్యాలు, బెదిరింపుల సంస్కృతికి తావులేదని స్పష్టం చేశారు. నగరంలోని 62 డివిజన్లలో ఎక్కడా చిన్న అలజడి కూడా లేకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలను సంపూర్ణంగా ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా నిర్వహి ంచాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పమన్నారు. అందుకనుగుణంగానే జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా విధులను నిర్వహిస్తోందని తెలిపారు. నగర ప్రజలందరూ ఎలాంటి భయాలు, సంకోచాలు లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నగరంలో కూటమి ప్రభుత్వం హయాంలో జరుగుతున్న వాస్తవ ప్రగతిని, అభివృద్ధిని చూసి ప్రజలంతా పట్టం కట్టబోతున్నారని, కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించాం

-జిల్లాలో 72.53 శాతం పోలింగ్ నమోదు

-జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, నవంబర్ 1 :

శ్రీ సత్యసాయి జిల్లాలోని 6 మున్సిపాలిటీల పరిధిలో 218 వార్డులకు నిర్వహించిన ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 72.53 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లాలో మునిసిపాలిటీల ఎన్నికల అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రాఫర్లను ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు, పోలింగ్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, అలాగే ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలకు జిల్లా యంత్రాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

-జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ...

రానున్న నవంబర్ 3వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను కూడా ఇదే విధమైన సమన్వయం, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లతో విజయవంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

అనంతపురంలో 500 పడకల కిమ్స్ సవీర విస్తరించిన ఆసుపత్రి ప్రారంభం

ముఖ్య అతిథులుగా మంత్రులు సత్యకుమార్ యాదవ్, పయ్యావుల కేశవ్ హాజరు







-200 మంది అంధులకు ఉచితంగా ఏఐ స్మార్ట్ గ్లాసెస్ పంపిణీ

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, నవంబర్ 01 :

అనంతపురంలో కిమ్స్ సవీర ఆసుపత్రి తన సేవలను మరింత విస్తరించింది. 500 పడకల సామర్థ్యంతో నిర్మించిన విస్తరింపు భవనం, అత్యాధునిక ప్రత్యేక వైద్య విభాగాలు మరియు ఏఐ సహాయక సాంకేతికత పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్, ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గతంలో 250 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రి సామర్థ్యాన్ని ఇప్పుడు 500 పడకలకు పెంచారు. దీనివల్ల అనంతపురం మరియు రాయలసీమ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సంక్లిష్టమైన చికిత్సలు అందించడమే ఈ విస్తరణ ముఖ్య ఉద్దేశం. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, “రాయలసీమ ప్రాంతంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేయడం తమ ప్రభుత్వ ప్రాధాన్యత. రేడియేషన్, సర్జికల్, డయాగ్నోస్టిక్ క్యాన్సర్ సదుపాయాలతో కూడిన 500 పడకల ఆసుపత్రి అనంతపురం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. నాణ్యమైన వైద్య సేవలను వికేంద్రీకరించడం ద్వారా స్థానిక ప్రజలకు ప్రయాణ భారంతో పాటు ఖర్చులు తగ్గుతాయి” అని పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి, మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, “ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య సదుపాయాలు జిల్లాల సామాజిక, ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయి. బెడ్ల సామర్థ్య పెంపుతో పాటు 200 మంది దృష్టిలోపం ఉన్నవారికి ఏఐ స్మార్ట్ గ్లాసెస్ పంపిణీ చేయడం అభినందనీయం. సాంకేతికతను సామాజిక సేవకు వినియోగించడంలో కిమ్స్ సవీర ఆదర్శంగా నిలిచింది” అని అన్నారు. అత్యాధునిక ఒంకాలజీ, మాతా-శిశు సంరక్షణ విభాగాల ఆవిష్కరణ: ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘ఒంకాలజీ బ్లాక్’ను ప్రారంభించారు. ఇందులో మెడికల్, రేడియేషన్, సర్జికల్ ఒంకాలజీ, హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే లీనాక్ ఎలెక్టా వర్సా హెచ్‌డీ, డిజిటల్ పెట్-సీటీ, బ్రాకీథెరపీ, గామా కెమెరా, డిజిటల్ మామోగ్రఫీ వంటి అత్యాధునిక వరికరాలను సమకూర్చారు. దీనితో పాటు ‘కడల్స్’ పేరుతో మాతా శిశు సంరక్షణ భవనాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు. కిమ్స్ హాస్పిటల్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి. భాస్కర్ రావు మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరికీ తమ సొంత ఊరిలోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే కిమ్స్ లక్ష్యం. హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమానంగా అనంతపురంలోనే సంక్లిష్ట చికిత్సలను అందిస్తున్నాం. తమ ఆసుపత్రిలో 90 శాతానికి పైగా చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందిస్తున్నాం” అని తెలిపారు. 200 మందికి ‘దృష్టి’ ఏఐ స్మార్ట్ గ్లాసెస్: సామాజిక బాధ్యత (CSR) కింద అనంతపురం జిల్లాకు చెందిన 200 మంది అంధులకు ‘దృష్టి’ (DRIISTI) ఏఐ స్మార్ట్ గ్లాసెస్‌ను ఉచితంగా అందించారు. కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ (KFRC), అచల హెల్త్ సర్వీసెస్ సహకారంతో రూపొందించిన ఈ పరికరాలలో అడ్డంకులను గుర్తించడం, టెక్స్ట్-టు-స్పీచ్, నావిగేషన్ సహకారం మరియు భారతీయ భాషల మద్దతు వంటి సదుపాయాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ సిఇఒ డాక్టర్ బి. అభినయ్, కిమ్స్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ అండ్ సిఇఒ బి. అద్విక్, యూపీఎస్సీ మాజీ సభ్యులు డాక్టర్ వై. వెంకటరామిరెడ్డి, గంగ, గౌరి, గాయత్రి, గౌతమి థియేటర్ల డైరెక్టర్ ఎన్. రామకృష్ణారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సానె వీరకిశోర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. సురేంద్రకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు ముందు పులివెందులలో దుండగుల ఘాతుకం

-అర్ధరాత్రి పలు వాహనాలకు నిప్పు

-15 వాహనాల్లో 8 పూర్తిగా దగ్ధం

-ఎన్నికల పోలింగ్‌కు ముందు జరగడంతో స్థానికంగా కలకలం

-ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

-వాహనాలు వ్యాపారి మధుసూదన్ రెడ్డికి చెందినవిగా గుర్తింపు

కదిలించే వార్త, నవంబర్ 01 :

పురపాలక ఎన్నికల పోలింగ్‌కు కొన్ని గంటల ముందు వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటి వద్ద నిలిపి ఉంచిన వాహనాలకు నిప్పుపెట్టారు. ఈ ప్రమాదంలో ఎనిమిది వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. పులివెందుల సమీపంలోని ఉలిమెల గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఆయన పులివెందులలోని శిల్పారామం సమీపంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో ఒక నివాసాన్ని నిర్మించుకున్నారు. అక్కడ 11 ద్విచక్ర వాహనాలు, 3 కార్లు, ఒక ట్రాక్టర్ ట్రాలీని నిలిపి ఉంచారు. శనివారం అర్ధరాత్రి సమయంలో దుండగులు ఈ వాహనాలకు నిప్పుపెట్టారు. మంటలు వేగంగా వ్యాపించడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే 8 వాహనాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలింగ్‌కు ముందు రోజు రాత్రి ఈ ఘటన జరగడంతో పట్టణంలో ఒక్కసారిగా కలకలం రేగింది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.



పులివెందులలో జగన్ పొలిటికల్ డ్రామా.. ఓటమి భయంతోనే కొత్త నాటకాలు: బీటెక్ రవి

-రాజకీయ లబ్ధి కోసమే పులివెందులలో జగన్ అలజడి సృష్టిస్తున్నారని విమర్శ

-వాహనాల దహనం జగన్ డైరెక్షన్‌లో జరిగిన ఒక డ్రామా అన్న రవి

-ఓటమి భయంతోనే సానుభూతి కోసం వైసీపీ కుట్రలు చేస్తోందని వ్యాఖ్య

-గతంలో బాబాయ్ హత్య తరహాలోనే టీడీపీపై నిందలు వేసే యత్నమని ఆరోపణ

-పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందన్న టీడీపీ నేత

కదిలించే వార్త, నవంబర్ 01 :

పులివెందులలో ఉద్రిక్తతలు సృష్టించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ అధినేత జగన్ ప్రయత్నిస్తున్నారని టీడీపీ పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఇటీవల జరిగిన వాహనాల దహనం ఘటన పూర్తిగా జగన్ డైరెక్షన్‌లో నడిచిన డ్రామా అని ఆయన విమర్శించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించి, టీడీపీకి చెడ్డపేరు తీసుకురావాలనే లక్ష్యంతోనే ఇలాంటివి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తన బాబాయ్‌ని హత్య చేసి, ఆ నేరాన్ని టీడీపీపైకి నెట్టేందుకు ప్రయత్నించినట్లే, ఇప్పుడు వాహనాలను తగలబెట్టి మరోసారి తమపై నిందలు వేయడానికి కుట్ర చేస్తున్నారని బీటెక్ రవి ఆరోపించారు. ముందు రోజు రాత్రి వాహనాలను తగలబెట్టడం, తెల్లారేసరికి దాడి జరిగిందంటూ ప్రచారం చేయడం వెనుక రాజకీయ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఓటమి భయంతోనే జగన్ ఇలాంటి కొత్త నాటకాలకు తెరతీశారని, పులివెందులలో అలజడి సృష్టించి ప్రజల్లో సానుభూతి పొందాలన్నది వైసీపీ ఎత్తుగడ అని విమర్శించారు. అయితే, గతంలోలా ప్రజలు భయపడే పరిస్థితులు ఇప్పుడు లేవని, పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని బీటెక్ రవి స్పష్టం చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధి, శాంతియుత వాతావరణాన్నే ఆశిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.



కడప, పులివెందులలో టెన్షన్.. వైసీపీ, టీడీపీ ఏజెంట్ల మధ్య తోపులాట

-తమను పోలింగ్ కేంద్రాల్లోకి రానివ్వడం లేదంటూ వైసీపీ ఏజెంట్ల నిరసన

-టీడీపీ ఏజెంట్లు ఫోన్లు పగలగొట్టి, చొక్కాలు చించారని ఆరోపణ

-పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు హెచ్చరికలు జారీ

-ఉద్రిక్తతల తర్వాత ప్రశాంతంగా పోలింగ్



కదిలించే వార్త, నవంబర్ 01 :

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కడప, పులివెందులలోని వలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ ఏజెంట్ల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో అది కాస్తా తోపులాటకు దారితీసింది. ఫలితంగా పోలింగ్ ప్రక్రియకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. తమను పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లకుండా టీడీపీ ఏజెంట్లు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ వైసీపీ ఏజెంట్లు ఆందోళనకు దిగారు. టీడీపీ ఏజెంట్లు తమ మొబైల్ ఫోన్లు పగలగొట్టి, చొక్కాలు చింపివేశారని ఆరోపించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం ముదరడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. పోలీసుల జోక్యంతో ఇరువర్గాలు శాంతించడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం పోలింగ్ ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోంది. ఓటర్లు క్యూలైన్లలో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఓటర్ గుర్తింపు కార్డు లేనివారు ఆధార్ సహా ఇతర 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ఓటు వేయడానికి అధికారులు అనుమతినిస్తున్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 &
Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710